


www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 29 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 252 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాంగ్రెస్ మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీళ్లే


2లో..

# హుస్నాబాద్ టూ గజ్వేల్..

**96 ప్రజా ఆశీర్వాద సభలతో సీఎం కేసీఆర్ రికార్డు**

**రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ..**

**ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు.. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా**

**24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నా.. సీఎం కేసీఆర్**






**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకునే దిశగా బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఎలాంటి విరామం లేకుండా, రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తూ, ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు కేసీఆర్. అలా ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ 96 ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని రికార్డు సృష్టించారు.

ఈసారి కూడా బీఆర్ఎస్సే అధికారంలోకి రాబోతుందని, గతంలో కంటే అధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని బీఆర్ఎస్ శ్రేణుల్లో, ప్రజల్లో విశ్వాసం నింపారు కేసీఆర్. కాంగ్రెస్ గెలిచేది లేదు, సచ్చేది లేదు.. ఆ పార్టీ గెలిస్తే డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేస్తూకేసీఆర్ తన ప్రచారాన్ని కొనసాగించారు.

**రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ..**

అక్టోబర్ 15వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఆ రోజు నుంచి నేటి దాకా అలుపెరగకుండా.. ప్రచార సభల్లో పాల్గొని బీఆర్ఎస్ కార్యకర్తలను, ప్రజలను చైతన్యపరిచారు. దీపావళి పండుగ నేపథ్యంలో ప్రచారానికి ఓ మూడు రోజుల పాటు విరామం ప్రకటించారు. అనంతరం ఏ ఒక్క రోజు కూడా ఖాళీగా ఉండకుండా కేసీఆర్ రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు.

**ప్రతిపక్షాలను ఎండగడుతూ..**

ఎన్నికల ప్రచార సభల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పదేండ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రగతికి అడ్డుపడ్డ ప్రతిపక్షాలను ఎండగడుతూ.. వారి హయాంలో ఎలాంటి మోసం జరిగిందో ప్రజలకు విడమరిచి చెప్పారు కేసీఆర్. రైతుబంధు, ధరణి, 24 గంటల కరెంట్, దళితబంధు వంటి అంశాలను కేసీఆర్ ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇవన్నీ మాయమవుతాయని, వారు అదే విషయాన్ని



## కేసీఆర్ వస్తేనే.. రాష్ట్రం ప్రశాంతం

**బీఆర్ఎస్‌కే మజ్లిస్ సంపూర్ణ మద్దతు**

**కాంగ్రెస్, బీజేపీలు బయటకుమాత్రమే శత్రువులు**

**రెండు పార్టీల మధ్యన చీకటి ఒప్పందం**

**ముస్లింలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేయండి**

**సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**షాహిన్‌నగర్ సభలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ**



## తెలంగాణలో ఊహించని అభివృద్ధి

**ఇక్కడికి వచ్చేయాలని అనిపిస్తున్నది**

**ఇలాంటి సర్కారును గెలిపించుకోవాలి**

**టాంజానియా మాజీ మేయర్ గులాం హఫీజ్**



## మైకులు మూగబోయాయి.. ఇక మోగాల్సింది ఈవీఎంలే..

**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం ముగిసింది. దాదాపు నెల రోజుల పాటు ప్రచారం కొనసాగింది. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందుగా ఎన్నికల ప్రచారం ముగించాలనే ఎన్నికల సంఘం నిబంధన కారణంగా, మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పార్టీల మైకులు మూగబోయాయి. 5 గంటలకు ముందే పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించుకున్నారు. చివరి రోజైనా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పార్టీలు బైక్ ర్యాలీలు, రోడ్ షోలు భారీగా నిర్వహించి, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ఇక రాష్ట్రంలోని 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియగా, 13 నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే ముగిసింది. ఈనెల 3న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా ఈనెల 30న ఎన్నికలు జరగనున్నాయి. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలు ప్రచారాన్ని హోరెత్తించారు. ఎన్నికల



ప్రచారం చివరి రోజున సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో ఎన్నికల ప్రచారాన్ని ముగించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

**సీఈఓ వికాస్ రాజ్**


2లో..


## గెలిచేది.. నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే..

**కాంగ్రెస్‌ది వాపేనన్న మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో గెలిచి నిలిచేది బీఆర్ఎస్ మాత్రమేనని ప్రచార సరళి నిరూపించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టీ హరీశ్‌రావు తెలిపారు. ఈమేరకు ఆయన ట్విటర్ (ఎక్స్)లో ట్వీట్ చేశారు.

కాంగ్రెస్ ది బలుపు కాదు వాపేనని విఫలమైన వారి సభలు రుజువు చేశాయి. కాంగ్రెస్ బీజేపీల నుంచి ఎంత మంది పొలిటికల్ టూరిస్టులు వచ్చినా కేసీఆర్‌కే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కేసీఆర్‌పై తెలంగాణ ఏక పక్షంగా తన అభిమానాన్ని చాటుకోబోతోంది. మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి, కేసీఆర్ గారిని హ్యాట్రిక్ సీఎం చేయాలని తెలంగాణ ప్రజలు మానసికంగా సిద్ధం అయ్యారు. ప్రచారంలో కష్టపడ్డ బీఆర్ఎస్ శ్రేణులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ స్ఫూర్తిని చివరి వరకు కొనసాగించి బీఆర్ఎస్‌కు భారీ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను%--% అని హరీశ్‌రావు తెలిపారు.తెలంగాణను సాధించి, అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా ఆశీర్వదించాలని మరోసారి కోరుతున్నాను. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినదించారు. ఈ పోస్టుకు ట్విటర్‌లో నెటిజన్ల నుంచి భారీ స్పందన వస్తున్నది. జై తెలంగాణ, అభివృద్ధికే ఓటు వేస్తామని నెటిజన్లు తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు.



## రూ.2.79 కోట్ల నగదు పట్టివేత

**రాష్ట్రవ్యాప్తంగా సోదాలు**

**హైదరాబాద్‌లో ఒక్కరోజే 1.63 కోట్లు,**

**మంచిర్యాలలో 55 లక్షలు నగదు స్వాధీనం**



# హుస్నాబాద్ టూ గజ్వేల్..

బహిరంగంగా చెబుతున్నారని కేసీఆర్ ప్రజలకు వివరించారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా దగా పడ్డ దళిత జాతిని అభివృద్ధి చేసేందుకు దళితబంధు తీసుకొచ్చామన్నారు. ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గాల్లో ఒకే విడుతలో దళితబంధు తీసుకొస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఇక గిరిజనులకు కూడా పోడు పట్టాలిచ్చి వారికి రైతుబంధు అందేలా చేశామన్నారు.

ఇందిరమ్మ రాజ్యంపై నిప్పులు చెరుగుతూ..

ఇందిరమ్మ రాజ్యం అని ప్రచారాన్ని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీపై కూడా కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఆకలి రాజ్యం, ఎమర్జెన్సీ, ఎన్‌కౌంటర్లు, రక్తపాతం జరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు. దళితులు, గిరిజనులను పట్టించుకోలేదని, వారిని ఓటు బ్యాంకుగానే చూశారని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీ రామారావు పార్టీ పెట్టి 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు ఇచ్చారని, రామారావు ఆ బియ్యం ఇవ్వడంతోనే పేదల కడుపు నిండిందని కేసీఆర్ ప్రజలకు విడమరిచి చెప్పి, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగట్టారు.

ప్రతిపక్షాల మోసాలను బట్టబయలు చేస్తూ..

ఇక ఆయా నియోజకవర్గాల్లో పర్యటన సందర్భంగా, స్థానికంగా కాంగ్రెస్, బీజేపీ చేసిన మోసాలను కేసీఆర్ బట్టబయలు చేశారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, మెదక్ లాంటి జిల్లాల్లో పరిశ్రమలను మూయించిందే కాంగ్రెస్ పార్టీ అని, కార్మికులను రోడ్డు న పడేసిందే కాంగ్రెస్ నేతలు అని కేసీఆర్ దుమ్మెత్తిపోశారు. నాణ్యమైన కరెంట్ ఇవ్వకుండా రైతులను మోసం చేశారని, పరిశ్రమలు కూడా తరలిపోయేలా చేశారని కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కరువుకు, వలసలకు నిలయంగా మారిందని సీఎం గుర్తు చేశారు. పాలమూరు ఎత్తిపోతలపై 196 కేసులు వేసి ఇబ్బంది పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

ప్రాంతీయ పార్టీలదే హవా..

ఈ దేశంలో జాతీయ పార్టీలకు స్థానం లేదని, 2024 ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలదే హవా ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. జాతీయ పార్టీల వల్ల ప్రజలకు ఉపయోగం లేదని, బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో చక్రం తిప్పబోతుందని కేసీఆర్ పలు సభల్లో ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ వందకు వంద శాతం సెక్యులర్ పార్టీ అని, బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో కర్ఫ్యూ, మతకల్లోలాలు జరగలేదని స్పష్టం చేశారు. దాని కారణంగానే రాష్ట్రానికి వేల సంఖ్యలో పెట్టుబడులు తరలివచ్చి, లక్షల మంది ఉపాధి కల్పించాయని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలని కేసీఆర్ ప్రశ్నించారు.

హెలికాప్టర్ మొరాయించినా..

తన పర్యటనలో భాగంగా హెలికాప్టర్లలో తిరుగుతూ రోజుకు నాలుగు నియోజకవర్గాలను చుట్టివచ్చారు కేసీఆర్. రెండు, మూడు సార్లు హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తినప్పటికీ కేసీఆర్ వెనుకడుగు వేయలేదు. ఒక గంట ఆలస్యమైనప్పటికీ రోడ్డు మార్గం ద్వారా వెళ్లి ప్రచార సభల్లో పాల్గొని, కార్యకర్తలను, ప్రజలను ఉత్తేజపరిచారు. ఆ విధంగా కేసీఆర్ దాదాపు 45 రోజుల పాటు తీరిక లేకుండా బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు.

ఆనవాయితీ ప్రకారం నవంబర్ 4వ తేదీన సిద్దిపేట నియోజకవర్గంలోని కోనాయపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సీఎం కేసీఆర్ నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలను అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి శాసనసభకు వేసే(రెండు సెట్లు) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. 9వ తేదీన ఉదయం గజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో కేసీఆర్ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు.. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా: సీఎం కేసీఆర్

వరంగల్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ఆఖరి రోజైన మంగళవారం వరంగల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ ఈ వరంగల్ నగరంలోనే జరిగిందని, భద్రకాళీమాత ఆశీర్వాదంతో మనం తెలంగాణ సాధించుకున్నమని అన్నారు. అమ్మవారికి కిరీట ధారణ చేసి తాను మొక్కు కూడా చెల్లించుకున్నానని తెలిపారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'అన్నింటికన్నా మించి వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఏందంటే.. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం పెట్టడం, చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం. ఇది కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నా. నేను ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ గారిని, నాకు ఆ రోజు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారిని నేను మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నా. ఈ సందర్భంగా నేను చెప్పేదేందంటే ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలె. మీరు వేసే ఓటు తెలంగాణతోపాటు వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తది. కాబట్టి అసుంటి ఓటును ఆషామాషీగా వేయవద్దు. మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి వేయాలె. అప్పుడే మంచి జరుగుతది. కాబట్టి మీ గ్రామాలల్లో బాగా చర్చించి, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తెల్చుకుని ఓటేయాలె' అని సూచించారు.

'కాంగ్రెస్ నేతలు తమ పార్టీ గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగినయ్. తెలంగాణ కోసం ఉద్యమించిన 400 మందిని కాల్చిచంపింండ్రు. ఎమర్జెన్సీ పెట్టి అందర్నీ జైళ్లల్ల పెట్టింండ్రు. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా..? కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మనలను గోసపెట్టింది. కొట్లాడంగ, కొట్లాడంగ ఆఖరికి తెలంగాణ ఇచ్చింండ్రు. తెలంగాణ ఏర్పడంగనే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఆసరా పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతబంధు, రైతుబీమా లాంటి పథకాలు తీసుకొచ్చినం. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా తాము నిర్ణయాలు చేసినం' అని చెప్పారు.

24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నా.. ఎమోషనల్ అయిన సీఎం కేసీఆర్

గత 24 ఏండ్లుగా తెలంగాణ ఆశగా, శ్వాసగా బతుకుతున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను, కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీలో ఉన్నారు.

ఈ ఎన్నికల్లో ఇది నా చివరి సభ.. ఇది 96వ సభ. తెలంగాణ రాష్ట్రం గురించి కూడా ఒకసారి చెప్పాలి. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను. కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి. ఇక్కడ వచ్చేటటువంటి ట్రిపుల్ ఆర్ కూడా మన గజ్వేల్ మీదుగానే రాబోతుందని సంతోషంగా తెలియజేస్తున్నా. 24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. ఆ విషయం మీ అందరికి తెలుసు అని కేసీఆర్ పేర్కొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి ఇప్పుడు..?

ఉద్యమ సందర్భంలో తెలంగాదణ ఎట్ల తేవాలని ఆరాట పడ్డాను. పోరాటం చేశాను. కాంగ్రెస్ పార్టీ మోసం చేసినా తట్టుకోని, నిలబడి, మొండిగా, చివరకి మళ్లీ ధోకా చేశారని గుర్తించి, ఇక తప్పదనే నమ్మకానికి వచ్చి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్ష చేస్తే, 33 పార్టీలు మనకు అండగా వస్తే అప్పుడు దిగొచ్చింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ కాంగ్రెస్ పార్టీ అనేక విషయాలు మాట్లాడుతోంది. మేం గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి ఇప్పుడు. అసలు నాకర్థం కాదు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీ రామారావు పార్టీ పెట్టి 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు ఇయ్యాల్సి వచ్చింది. అప్పటి వరకు మన రాష్ట్రం ఆకలి కడుపుతోనే ఉన్నది కదా..? ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా ఎన్‌కౌంటర్లు, రక్తపాతం జరిగింది. మన తెలంగాణ ఉద్యమంలో 1969లో 400 మందిని కాల్చి చంపింది. ఇవన్నీ కావాలని మళ్లీ కోరుతున్నారు. ఇది ఎట్ల ఉందంటే తద్దినం ఉందని భోజనానికి పిలిస్తే రోజు మీ ఇంట్లో ఇట్లనే జరగాలని అన్నడట యెన్కటికి ఒకడు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ గెలిచేది లేదు సచ్చేది లేదు. కానీ గెలిస్తే మటుకు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్ మొసలి కన్నీరును నమ్మితే
# ప్రజలకు కన్నీళ్లే

**తెలంగాణ కేసరి, నిజామాబాద్, నవంబర్ 28**

కాంగ్రెస్ మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీళ్లే మిగుల్తయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బాండ్ పేపర్ల పేరుతో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. 137 ఏండ్ల చరిత్ర కలిగిన ఆ పార్టీ ఇంత స్థాయికి దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. జీవన్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భట్టివిక్రమార్క వంటి పెద్ద నాయకులు కూడా బాండ్ పేపర్ రాసివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిదంటే ప్రజల్లో ఆ పార్టీ ఎంత విశ్వాసం కోల్పోయిందో అర్థంచేసుకోవచ్చన్నారు. నిజామాబాద్‌లో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఇదేవిధంగా డ్రామా చేసిందన్నారు. 223 సీట్లలో పోటీచేసిన ఆ పార్టీ అభ్యర్థులు హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాశారని, కానీ వాటిలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేకపోయారని విమర్శించారు.

కర్ణాటకలో మహిళలకు రూ.2 వేల పెన్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలను ఇంకా ప్రారంభించలేదని చెప్పారు. యువనిధి కింది ఇస్తామన్న మొత్తాన్ని కూడా పంపిణీ చేయడం లేదని, బియ్యం పథకానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి బస్సుల సంఖ్యను భారీగా తగ్గించారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రతిపక్షాలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం బీజేపీ పాలనలో ఉన్న హర్యానా మొదటి స్థానంలో ఉందని, కాంగ్రెస్ అధికారంలోని రాజస్థాన్ రెండో స్థానంలో ఉందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ కలిసి గత ఐదేండ్లలో 21 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చాయన్నారు.

కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో 2.30 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందని చెప్పారు. వాటిలో ఇప్పటికే 1.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రైవేటు రంగంలో 30 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరుద్యోగ మీటింగ్‌లు ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగతకు నిదర్శనమన్నారు. వాళ్ల మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీళ్లే మిగులుతాయన్నారు.

55 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ 6 గంటల కరెంటే ఇచ్చిందని, కానీ తాము వ్యవసాయం, పరిశ్రమలు, ఇండ్లకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టడానికి కాంగ్రెస్ నేతలకు మనసు ఒప్పుకోలేదన్నారు. గతంలో వెయ్యి గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉండేదని, ఇప్పుడు ఒక్క గ్రామంలో కూడా ఫ్లోరైడ్ లేదన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 65 వేల మంచాలు ఏర్పాటు చేసుకున్నామని, నేడు గవర్నమెంట్ హాస్పిటళ్లలో డెలివరీలు బాగా పెరిగాయన్నారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో 6700 కిలోమీటర్ల రోడ్లు నిర్మిస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలోనే 13 వేల కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించిందన్నారు. రెండు పర్యాలయాల్లో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రేషన్ కార్డుల సమస్య పరిష్కరించి అందరికీ రూ.5 లక్షల బీమా కల్పిస్తామన్నారు. గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు కొత్త పాలసీ ప్రకటిస్తామని చెప్పారు. మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరుతో రూ.3 వేలు అందజేస్తామన్నారు.

## ఎన్నికల దృష్ట్యా జిల్లాలో మద్యం దుకాణాలు మూసివేత

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

30వ తేదీన జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు డిపోలు సోమవారం సాయంత్రం 04 గంటల నుంచి 30 వ తారీకు పోలింగ్ ముగిసే వరకు మూసి ఉంచడం జరుగుతుందని

జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తు%శీ%టారని, ప్రజలు ఏమైనా పిర్యాదులు ఉంటే జిల్లా అబ్కారీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 08744-242464 కు ఫోన్ కు తెలియచేయాలని ఆయన తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. 13 నియోజకవర్గాల పరిధిలో నాలుగు గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది. సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారిలో 1,62,98,418 మంది పురుషులు, 1,63,01,750 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. థర్డ్ జెండర్ ఓటర్లు 2,676 మంది, సర్వీ ఓటర్లు 15,406, ఓవర్సీస్ ఓటర్లు 2,944 మంది ఉన్నారని వికాస్ రాజ్ తెలిపారు.

119 నియోజకవర్గాల్లో 2290 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర బలగాలు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఎన్నికల విధుల్లో లక్ష మంది పాల్గొంటున్నారని అన్నారు. తెలంగాణ పోలీసులు 65వేల మంది, 18 వేల మంది హోంగార్డులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. మొత్తం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో లక్ష మంది భద్రతా సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. 375 కంపెనీల కేంద్ర బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారన్నారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 19,375 ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వికాజ్ రాజ్ చెప్పారు. బుధవారం సాయంత్రం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రచారం నిలిపేయాలని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం నిలిపేయాలని చెప్పారు. రేపు ఎన్నికల సిబ్బంది సామగ్రి పంపిణి చేస్తాం అని వికాస్ రాజ్ చెప్పారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇక వివిధ పార్టీల పోలింగ్ ఏజంట్లు ఉదయం 5.30 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా, అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 166 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు ఏర్పడకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణకు పిలుపునివ్వడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని నియమించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఐదంచెల భద్రత ఉంటుందన్నారు. 10 వేలకు పైగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.

ఎన్నికల నేపథ్యంలో బుధ, గురు వారాల్లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్థ గంట వరకూ ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపైనా నిషేధం విధించారు. ఈ నెల 30న పోలింగ్, వచ్చే నెల మూడో తేదీన కౌంటింగ్ జరుగనున్నది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నిఘా ఉంటుంది. 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందని వికాస్ రాజ్ చెప్పారు.

పోలింగ్ ముగిసిన తర్వాత అర్థ గంట వరకూ ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపైనా నిషేధం విధించారు. ఈ నెల 30న పోలింగ్, వచ్చే నెల మూడో తేదీన కౌంటింగ్ జరుగనున్నది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నిఘా ఉంటుంది. 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందని వికాస్ రాజ్ చెప్పారు. 4000 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో అదనపు సిబ్బందిని నియమిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను భద్రతా సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకుంటారని వెల్లడించారు.ఏ రాజకీయ పార్టీ ఎటువంటి ప్రచారం చేయకూడదని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. నగదు, మద్యం సరఫరా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ రూ.709 కోట్ల నగదు జప్తు చేశామని చెప్పారు. సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అదనపు భద్రతా బలగాలను నియమిస్తామన్నారు. సినిమాలు, సోషల్ మీడియాలో ప్రచారంపై నిషేధం అమల్లో ఉంటుందన్నారు.

## తెలంగాణలో ఊహించని అభివృద్ధి

**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూస్తే ఇక్కడి వచ్చి ఉండాలని అనిపిస్తున్నదని టాం జానియాలోని షిన్యాంగా మున్సిపల్ కౌన్సిల్ మాజీ మేయర్ గులాం హఫీజ్ అబూబకర్ ముకాదమ్ పేర్కొన్నారు. మంగళవారం హోం మంత్రి మహమూద్‌అలీతో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్ సహా తెలంగాణవ్యాప్తంగా మన కండ్లముందే ఊహించని అభివృద్ధి జరిగిందని చెప్పారు. 2011లో తెలంగాణకు ఒకసారి వచ్చానని, ఇప్పుడు 2023లో మళ్లీ వచ్చానని పేర్కొన్నారు. నాటికి నేటికి ఇంతటి అభివృద్ధిని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. టాంజానియాను వదిలి తెలంగాణను రావాలనిపిస్తున్నట్టు తెలిపారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉం దని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌తోనే ముస్లింల అభివృద్ధి: హోంమంత్రి

దేశంలో ముస్లిం మైనార్టీలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా.. తెలంగాణలో ముస్లిం, మైనార్టీలంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారని, అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమని హోంమంత్రి మహమూద్‌అలీ స్పష్టం చేశారు. మైనార్టీల రక్షణ కోసం దేవుడు పంపిన ఫరిష్తా (దైవదూత) సీఎం కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజాంఅలీ, బద్రూద్దీన్, అర్షద్ అలీఖాన్, మునీభాయ్, మసివుల్లాఖాన్, మఖీత్ చందా, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.79 కోట్ల
# నగదు పట్టివేత

**హైదరాబాద్, నవంబర్ 28 (అక్షరం న్యూస్)**

ఎన్నికల నేపథ్యం లో రాష్ట్రవ్యాప్తంగా అధికారుల తనిఖీలు విస్తృతంగా కొనసాగు తున్నాయి. మంగళ వారం రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఇన్నోవాలో రూ.కోటి 60 లక్షల 80 వేల నగదు లభ్యమైంది. ఇది జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థికి చెందిన నగదుగా పోలీసులు భావిస్తున్నారు. బంజారాహిల్స్‌లో మంగళవారం ఒక్కరోజే ఫ్లయింగ్ స్కాడ్ రూ.2,50,000 పట్టుకోగా.. ఇప్పటి వరకు మొత్తం రూ.4,73,22,470 నగదు సీజ్ చేశారు. పోలీస్ అథారిటీ ద్వారా రూ.12,78,24,588 నగదు స్వాధీనం చేసుకోగా, ఇప్పటి వరకు రూ.86,68, 89,427 నగదును సీజ్ చేసినట్టు ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు.

మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లోని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మాధవరపు వెంకట రమణారావు ఇంట్లో సోమవారం రాత్రి తనిఖీ చేసి రూ.55 లక్షలను పట్టుకున్నట్టు ఎఫ్ఎస్‌టీ టీం అధికారి రాజన్న తెలిపారు. కాంగ్రెస్ కామారెడ్డి పట్టణ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు స్థానిక పోలీసులతో కలిసి నిర్వహించిన తనిఖీల్లో రూ.60 లక్షల వరకు నగదు దొరికినట్టు సమాచారం. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి చింతల రాంచంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు డ బ్బులు పంచుతున్న ఇద్దరు బీజేపీ కార్యకర్త లను ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఫిలింనగర్‌లోని దీన్‌దయాళ్‌నగర్‌కు చెందిన ఎర్రబోతు మోహన్‌రావు, గచ్చిబౌలికి చెందిన మాగాని రాజు సోమవారం రాత్రి బీజేపీ అభ్యర్థి చింతలకు ఓటేయాలని రూ.2 వేల చొప్పున ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితులను రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## కేసీఆర్ వస్తేనే.. రాష్ట్రం
# ప్రశాంతం

బడంగ్‌పేట, నవంబర్ 28 : కాంగ్రెస్, బీజేపీలు బయటకు మాత్రమే శత్రువులుగా కనిపిస్తాయి కానీ.. రెండు పార్టీలు ఒక్కటేనని, వారి మధ్యన చీకటి ఒప్పందం ఉన్నదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మైనార్టీల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి షాహిన్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎంపీ అసద్దుదీన్ ఒవైసీ హాజరై ప్రసంగించారు. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తున్నదని, జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. ఐటీ సంస్థల ఏర్పాటుతో అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న బీఆర్ఎస్ వైపే నిరుద్యోగులు నిలువాలని పిలుపునిచ్చారు. ఐటీ హబ్‌లో లక్షల ఉద్యోగాలు వస్తాయని మైనార్టీలకు బరోసా కల్పించారు.

హైదరాబాద్ పేరు మారుస్తామని చెబుతున్న బీజేపీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ విష ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు వేయవద్దని, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కే ముస్లిం, మైనార్టీలు ఓటు వేయాలని, మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అయితేనే రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే నగరంలో అలజడి సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దులా సాదీ, మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ ఖలీఫా, ఈసూఫ్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు, ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో "కాక"తనయుడిగా రాష్ట్రానికి ఊపిరి పోసాను..

## - బాల్క సుమన్ కు ప్రమోషన్ కాదు ఓడిపోతున్నాడు
## - చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్




**మంచిర్యాలబ్యూరో,నవంబరు28, (అక్షరం న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో స్వర్గీయ వెంకటస్వామి స్వామి కాక తనయుడిగా ఆయన కొడుకుగా రాష్ట్రానికి ఊపిరి పోసినట్లు కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల హైటెక్ సిటీలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ..చెన్నూరుకు వచ్చిన కేటీఆర్ బాల్కసుమన్ కు ప్రమోషన్ ఇస్తున్నట్లు చెప్పడంపై చెన్నూరు బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ప్రజల ఓట్లతో చిత్తుగా ఓడిపోతున్నట్లు తెలిపారు.కేటీఆర్ అనుభవం లేని ఒక్క బచ్చ అన్నారు.తెలంగాణ ఉద్యమం ఎట్ల ప్రారంభం అయిందని కాకా కృషి ఏందని సోయి లేక మాట్లాడినట్లు గుర్తు చేశారు.కాకా వెంకటస్వామి తెలంగాణ వాదన్నారు.కాకా 1969లో తూటా దెబ్బలు తిన్నడని ఉద్యమం కోసం ఆనాడు సిడబ్ల్యుసి సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు.2004లో కాంగ్రెస్,టీఆరెస్ పొత్తు కోసం కేసియార్ కాకా దగ్గరికి వచ్చిండని ఆయన తండ్రి వెంకటస్వామి కృషితోనే పొత్తు కుదిరిందని స్పష్టం చేశారు.అలాగే 2013లో తెలంగాణ ఉద్యమానికి తాను ఊపిరి పోసినట్లు వివేక్ ప్రకటించారు.తాను కాంగ్రెస్ నుంచి టీఆరెస్ లోకి పోవడంతోనే సోనియాగాంధీ తెలంగాణ ఆకాంక్షను గుర్తించినట్లు వివరించారు. అంతేకాకుండా సిరిసిల్లలోని ఉద్యమంలో పోరాడిన కేకే మహేందర్ రెడ్డి సీటును 2009లో కేటీఆర్ కబ్జా చేసినట్లు ఆయన ఆరోపించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ దగ్గర రూపాయి లేదని ఏదైతే సూట్కేస్ అంటున్నావో అందులో వివేక్ కేసీఆర్ కు సూట్ కేసు ఇచ్చినట్లు ఆయన వ్యాఖ్యానించారు.కాకా కుటుంబంతోనే కేసీఆర్ లాభ పడిందని చెన్నూరు పై అవగాహన లేక కేటీఆర్ మాట్లాడినట్లు బాల్క సుమన్, కేటీఆర్ లు ప్రగతి భవన్లో జల్సాలుకు పరిమితమైనట్లు పేర్కొన్నారు.అబద్ధాలు చెప్పడం కల్వకుంట్ల కుటుంబం,సుమన్ కు అలవాటైందని చెన్నూరు రూపు రేఖలు మారలేదు కాని సుమన్ రూపు రేఖలు బాగా మారాయఅన్నారు.కల్వకుంట్ల కుటుంబం సుమన్ కలసి చెన్నూరు లో దోపిడీ చేసినట్లు తెలిపారు.ఆ ఇసుక దందా కోసమే బ్రిడ్జిలు రోడ్లు వేసి అదే నా అభివృద్ధి అన్నట్లు బాడ్కో సుమన్ ఉన్నాడన్నారు.కేసీఆర్ రిటైర్డ్ మెంట్ తీస్కున్నక కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నట్లు ఆశ పడుతున్నదని విమర్శించారు.ఆ కేటీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్ ప్రాజెక్టు అని ఒప్పుకున్నాడని అందుకే కరకట్ట కడ్త అంటున్నట్లు తెలిపారు.సూట్కేస్ లు పేరుతో వివేక్ పై తప్పుడుగా ఆరోపణలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను ఒక పారిశ్రామిక వేత్తను పైన దృష్ట్యా 10 వేల కోట్లు ట్యాక్స్ వివిధ రూపంలో కట్టినట్లు ఆయన తెలిపారు.అయితే సుమన్ కు ప్రమోషన్ కాదు నువ్ ఒడిపోతున్నావ్,కేసీఆర్ ఆడిపోతుండు సుమన్ ఓడిపోతున్నట్లు ప్రజల సర్వేలో నిర్ధారణ అయినట్లు తెలిపారు.కెసిఆర్ ప్రజల సొమ్మును జాతీయ నాయకత్వం కోసం వృధా చేసినట్లు కేసీఆర్, కేటీఆర్, సుమన్ అవినీతి అక్రమాల పై విచారణ చేసి జైలుకు పంపడం తప్పదన్నారు.వివేక్ పై తప్పుడు ఆరోపణతో రెయిడ్ చేసి ప్రెస్నోట్ ఇచ్చారని ఎన్నికల తర్వాత దర్యాప్తు సంస్థపై పరువునష్టం దావా వేస్తామన్నారు.ఆ కాళేశ్వరంపై హై పవర్ టీం తో రివ్యూ చేయించి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.



# బిజెపికి మద్దతు పలికిన పద్మశాలి కుల బాంధవులు...

### కొండ లక్ష్మణ్ బాపూజీ కలలుకన్న బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం
### బిజెపి పార్టీ కార్యాలయంలో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం



**హనుమకొండ/ పరకాల /నవంబర్ 28,అక్షరం న్యూస్.**

పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ కు మద్దతుగా పరకాల పద్మశాలీలు మద్దతు పలికారు. మంగళవారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ గాంధీ బీసీ వర్గాల ఆత్మబంధువు, బీసీ వర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన పద్మశాలీల ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ కలలు కన్నా బీసీ ముఖ్యమంత్రి తెలంగాణలో బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో బీసీ లందరూ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వారసులు పద్మశాలి కుల బంధువులందరూ డాక్టర్ కాళి ప్రసాద్ ను మద్దతు పలుకుతూ భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముందుకు వచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మనందరం బిసి ఎమ్మెల్యే, బీసీ ముఖ్యమంత్రిని గెలిపించుకొని తెలంగాణ గాంధీ కలలు కన్న ఆశయాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొరండ్ల కిషన్, పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు మంత్రి కాషయ్య,మంత్రి రాజేందర్, రేచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ సభ్యులు ధర్నా నారాయణ దాసు, నాయకులు గాజర్ల సదానందం, మంతెన సంతోష్, బలభద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# నా ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తా...

### పార్టీలకతీతంగా పరకాల ప్రజలకు ఉచిత వైద్యం
### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.
### అణచివేతకు గురైన ఉద్యమకారులరా బీజేపీని ఆదరించండి
### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి



**హనుమకొండ/ పరకాల /నవంబర్ 28,అక్షరం న్యూస్.**

పరకాల ప్రాంత ప్రజలకు గార్డియన్స్ ఆస్పత్రిలో పార్టీలకతీతంగా ఉచిత వైద్య సేవలు అందిస్తానని విలేకరుల సాక్షిగా పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు వాగ్దానం చేశారు. మంగళవారం పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పరకాలకు అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మ రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. పరకాల ప్రాంత ప్రజలకు పార్టీలకు అతీతంగా ఆధార్ కార్డు తోనే పదివేల నుండి 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని వాగ్దానం చేశారు. పరకాల ప్రాంతం లో ప్రజలందరూ బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని వారు చూపెడుతున్న ఆదరాబిమానులకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని అన్నారు. పరకాల ప్రజల చిరకాల వాంఛ అమరవీరుల జిల్లాకు కట్టుబడి ఉన్నానని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపాలని కోరారు. పరకాలలో గత పది సంవత్సరాల నుండి ప్రజలను మోసం చేస్తున్న ధర్మారెడ్డిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని, అలాగే కాంగ్రెస్ పార్టీ వ్యక్తి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది అక్కడ ప్రజలను మోసం చేశారని అదే వ్యక్తి మళ్ళీ ఒకసారి పరకాలకు వచ్చారని అలాంటి వ్యక్తిని పరకాల ప్రజలు నమ్మట్లేదని పరకాల ప్రజలందరూ బిజెపి వైపే ఉండి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాలలో అణిచివేత గురైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులందరూ బిజెపిని బలపరచాలని కోరారు. పార్టీ కండువాలు కప్పుకోకుండా బిజెపి పార్టీకి పూర్తి మద్దతిస్తున్న ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కు ఓటు వేసే ప్రసక్తి లేదని ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్తున్నారని 100% ఏకపక్షంగా బిజెపి పార్టీకి ఓట్లు వేసి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపిస్తున్నారని అన్నారు.సమావేశంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, మాజీ కౌన్సిలర్ బండి రాణి రవి, సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, బలబద్ర రాజు , మాజీ వార్డు సభ్యులు దార్న నారాయణదాసు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ నగర్ లో ఆరుకాళ్ల వింత గొర్రె పిల్ల జననం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 28**

: ప్రతి జంతువుకు నాలుగు కాళ్లు ఉండడం సహజం, కానీ ఓ గొర్రెకు ఆరు కాళ్లతో గొర్రె పిల్ల పుట్టిన సంఘటన మండలంలోని శివాజీనగర్లో లో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శివాజీ నగర్ గ్రామానికి చెందిన శివరాత్రి కొంరయ్య గొర్ల మందలోని ఓ గొర్రె వింత గొర్రె పిల్లకు జన్మనించింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోప తండాలుగా వచ్చి వింత గొర్రె పిల్లను చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా లంబు కిషన్ రెడ్డి




**జ్యోతి నగర్ నవంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఏరియా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా లంబు కిషన్ రెడ్డి నియమిస్తూ ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి అన్నారు.

# భారీ ర్యాలీతో పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రచార రోడ్ షో నిర్వాహణ



**మద్నూర్ / నవంబర్ 28(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

బాన్సువాడ నియోజక వర్గం బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం చివరి రోజు బాన్సువాడ పట్టణంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ రోడ్ షో కు నలుమూలల నుండి పోచారం అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ షో లో పాల్గొనడం తో బాన్సువాడ పట్టణం గులాబీ మాయంగా మారడం జరిగింది ఈ రోడ్ షోలో అన్ని వర్గాల వారు పాల్గొనడం జరిగింది. ముస్లిం మైనారిటీ నాయకులు ముస్లిం లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . పట్టణంలోని పలు విధుల గుండా పోచారం రోడ్ షో నిర్వహించడం జరిగింది. రోడ్ షోలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30న ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగిన వారు తప్పకుండ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ద్వారానే బంగారు తెలంగాణ ఏర్పడుతుందని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంకు కోట్ల రూపాయలు మంజూరు చేసుకొని అభివృద్ధి పర్చి ప్రజలకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ పట్టణం అభివృద్ధి ఒక జిల్లా స్థాయిలాగా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. పట్టణ కేంద్రంలో విద్య, వైద్యం సదుపాయలు కల్పించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ హయాంలో పేద ప్రజలకు ఉపయోగ పడే విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక యం. బి. బి. యస్. కాలేజీలు ప్రారంభించి పేద విద్యార్థులకు వైద్య విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. కావున తమరు అందరు అభివృద్ధి పరుస్తున్న బి. ఆర్. ఎస్. ప్రభుత్వన్ని మళ్ళీ మూడవ సారి అధికారంలోకి తీసుకోరావడానికి కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని కోరారు. ప్రజలు కూడా సానుకూలంగా స్పందిస్తూ పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గం అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ప్రదాత వైపు మొగ్గు చూపడం జరుగుతుంది. పోచారం ఇండ్లు లేని నీరు పేదలకు డబుల్ బెడఉరూమ్ లు మంజూరు చేసి లబ్ధిచేకూర్చడం జరిగింది. తెలంగాణా రాష్ట్రం లో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు యావత్ భారత దేశంలోని ఏ ఒక్క రాష్ట్రంలో అమలు కావడం లేదని తెలిపారు. కేవలం బి. ఆర్. ఎస్. ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలు రైతు బందు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, దివ్యంగుల పెన్షన్లు, వయస్సు పైబడిన వారికి పెన్షన్లు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తో పాటు పంటలు సాగు కొరకు ఆర్థిక సహాకారం అందించి వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా గురుకుల పాఠశాలలు ప్రారంభించి పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైనా ఆంగ్ల విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ నాయకుల యొక్క మాటలను నమ్మకుండా బంగారు తెలంగాణాలో అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న బి. ఆర్. యస్. ప్రభుత్వానికి కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి గా కెసిఆర్ మూడవ సారి ప్రమాణం చేయుటకు అందరి ఆశీస్సులు కారు గుర్తుకు ఓటు వేయాలాని కోరారు. బాన్సువాడ పట్టణానికి అన్ని రకాలుగా అభివృద్ధి పర్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి కు భారీ మెజారిటీతో గెల్పించడం జరుగుతుందని నియోజక వర్గం ప్రజలు ముక్తకంఠం తో తమ యొక్క అభిప్రాయాలను తెలియజేయడం జరుగుతుంది.

# ఎన్నికల నిర్వహణలో రానున్న 48 గంటలు మరింత అప్రమత్తత అవసరం

### - నాగర్ కర్నూల్ జర్నల్ అబ్జర్వర్ మిథిలేష్ మిశ్రా
### -ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
### - జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ నవంబర్ 28(అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో రాబోయే 48 గంటలు అత్యంత కీలకమని ఎన్నికల పరిశీలకులు మిథిలేష్ మిశ్రా అన్నారు.ప్రత్యేక పరిశీలన బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి, జర్నల్ అబ్జర్వర్ సతీష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ ఇస్మాయిల్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ గైకాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి నోడల్ అధికారులతో కలెక్టరేట్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచార కార్యక్రమాలు నిలిచిపోతాయని ఆయన తెలిపారు.ఎన్నికల అధికారులు ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు ఎన్నికల విభాగం అధికారుల కీలక పనులు మొదలవుతాయని వివరించారు. 144 సెక్షన్ అమలులోకి వస్తుందన్నారు.పార్టీల ప్రచారాలను నిలిపివేయాలన్నారు. 29, 30 తేదీల్లో దినపత్రికలు, టీవీ ఛానల్లలో ఇచ్చే తర్వాత ఎన్నికల విభాగం అధికారుల కీలక పనులు మొదలవుతాయని వివరించారు. ప్రకటనలకు అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతులు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ప్రకటనలు, బల్క్ మెసేజ్లు పంపకూడదన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై 'సీ విజిల్' యాప్ ద్వారా కానీ, కలెక్టరేట్లోని ప్రత్యేక కంట్రోల్ రూం నంబరు '1950'కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, పార్టీల నాయకులు నేటి సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా విడిచి వెళ్లాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లోపల, ఆవరణ బయట సీసీ కెమెరాలు బిగించాలన్నారు.ఈ నెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తతతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ఏ ఒక్క అధికారి అలసత్వంగా ఉండడానికి వీలులేదని హెచ్చరించారు.జిల్లాలో శాంతియుతంగా పోలింగ్ జరిగేలా ప్రతి ఎన్నికల నోడల్ అధికారి అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారుజిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..ఎన్నికల బాధ్యతలను నోడల్ అధికారులు పూర్తి పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు.వచ్చే ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు జిల్లా ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పరకాల పట్టణ ముఖ్య కూడలిలో బిజెపి వినూత్న ప్రచారం..

**హనుమకొండ/ పరకాల /నవంబర్ 28,అక్షరం న్యూస్.**

పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ గెలుపుకై పరకాల పట్టణంలో తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. పరకాల పట్టణంలో బస్టాండ్ కుడలి, పాత ఏటీఎం సెంటర్ ,అంబేద్కర్ సెంటర్, డిపో సెంటర్ ప్రాంతాలలో బిజెపి గెలుపుకై బిజెపి గుర్తులను, జెండా లను ప్రదర్శిస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ కై ప్రచారం నిర్వహించారు. పూర్ణ చారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలతో దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో, పరకాల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని దానికై పరకాల ప్రాంత ప్రజలందరూ సానుకూలంగా ఉన్నారని అన్నారు.




# మా యువకులందరం మొదటి ఓటు మీకే...!

**కారు గుర్తుపై ఓటు వేస్తాం..అభివృద్ధి ప్రధాతైన చల్మెడను గెలిపిస్తాం.**

**స్పష్టం చేసిన కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామ యువ ఓటర్లు.**









**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 28 (అక్షరం న్యూస్):**
వారంతా నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులు....మాములుగా అయితే ఓటు హక్కు ఉంది కదా అని ఎవరికో ఒకరికి ఓటు వేసి చేతులు దులుపుకుంటారని అందరం ఊహించుకుంటారు. కానీ అందరూ ఊహాలకు భిన్నంగా ఆలోచించారు ఆ యువకులు..తమ విలువైన మొదటి ఓటును వృధా చేయకుండా అభివృద్ధి ప్రధాత, సేవ గుణం కలిగిన వ్యక్తికి మాత్రమే వేస్తామని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే ఆలస్యం వెంటనే సదరు అభ్యర్థిని కలిసి తమ మొదటి ఓటు మీకే అంటూ ప్రకటించారు. వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సుమారు 50మంది యువకులు నూతనంగా ఓటు హక్కు పొందారు. అయితే మొదటిసారి ఓటు హక్కు వచ్చింది కనుక ఓటు ఎవరికి వేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు. ఈ క్రమంలో అందరి అభ్యర్థుల గుణగణాలు, లక్ష్యాలు, ఆశయాలను, మేనిఫెస్టోలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని పరిగణలోకి తీసుకున్న తర్వాత వేములవాడ నియోజకవర్గ అభివృద్ధితో పాటు తమ గ్రామం అభివృద్ధి చెందాలన్నా...ప్రజల కష్టాలు, సమస్యలు తీరాలన్నా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు నాయకత్వమే కావాలని, ఆయన వల్లనే ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నిచ్ఛయించుకున్నారు. వెంటనే గ్రామ సర్పంచ్ మంతెన సంతోష్, ఎంపీటీసీ పల్లె మంజుల-రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడను కలిసి "మీకే మా మొదటి ఓటు" అంటూ ప్రకటించారు. అట్లాగే బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి కారు గుర్తు గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడుతూ నూతనంగా ఓటు హక్కు పొందిన ఓటర్లు తన దగ్గరికి వచ్చి ఓట్లు తనకే వేస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉందని, గెలిచిన వెంటనే యువకుల ఆశయాలను నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి బాంధవుడు మర్రి

**చేసిన సంక్షేమాన్ని చూసి ఓటేయండి. - మర్రి జమున.**


**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి /నవంబర్ 28(అక్షరం న్యూస్ )**
నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి బాంధవుడు బుడుగు బలహీనవర్గాల సంక్షేమ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అని సంక్షేమాన్ని చేసిన పనులను చూసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సతీమణి మర్రి జమున అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు స్థానిక నెహ్రూ చౌరస్తా వద్ద రోడ్ షోలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకుపోతుందని దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమం అని పార్టీ ప్రజలకు ఎన్నో రకాల ప్రజాఉపయోగపతకాలను అందించిందని అన్నారు తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు ,బలహీన వర్గాల మరియు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి పసిడి సిరులతో ఆహార ధాన్యాలతో పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దని,అన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరించి మరొకసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాధవరం హన్మంతరావు ఎం పి పి కొమ్ము మధు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి లు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 28 నుంచి సాయంత్రం 5 గంటల నుండి మద్యం షాపులు బంద్

**అతిక్రమిస్తే ప్రజా ప్రాతినిధ్యం చట్ట ప్రకారం కఠిన చర్యలు .**

**జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్.**




**నాగర్ కర్నూల్ నవంబర్ 28(అక్షరం న్యూస్)**
ఈనెల 30 న నాగర్ కర్నూల్ జిల్లాలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని వైన్స్, బార్లు, కల్లు కంపౌండ్లను 28వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి మూసి వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ పోలింగ్ ముగిసిన అనంతరం తిరిగి షాపులను తెరుస్తారని అన్నారు.అదేవిధంగా డిసెంబర్ మూడోవ తేదీన కౌంటింగ్ సందర్భంగా కూడా మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు.
ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా, మద్యం నిలువ చేసినా వారిపై 1951 ప్రజా ప్రాతినిధ్యం చట్టం 135 సి ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై రాజన్న సాక్షిగా అమలు పరిచే బాధ్యత నాదే...!

**ఇచ్చిన మాటకు రాజన్న సాక్షిగా కట్టుబడి ఉంటా.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్.**

**నియోజకవర్గ ప్రజలను వేడుకుంటున్న వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 28 (అక్షరం న్యూస్):**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే 6 గ్యారంటీలను అమలుపరిచే బాధ్యత నాదేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ రాజన్న ఆలయ ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని బాండ్ పేపర్ పై సంతకం చేసి మరి హామీ ఇచ్చారు. ముందుగా ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని రాజన్న ప్రధాన ద్వారం ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిక పనిచేస్తూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడతానని నిజాయితీగా నా బాధ్యతలన్ని నిర్వహిస్తానని మాట ఇచ్చారు. నియోజకవర్గ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నడుచుకుంటానని రాజన్న సాక్షిగా బాండ్ పేపర్ పై సంతకం చేసి తన మనసులోని మాటను విలేకరుల ముందు ఉంచారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించుకోవాలని కోరారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్న నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, కడారి రాములు, నేరెళ్ల తిరుమల గౌడ్, వంగళ శ్రీనివాస్ వస్తాద్ కృష్ణ తదితరులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణ

**స్ట్రాంగ్ రూమ్ ఈవీఎం పరికరాల మూమెంట్, తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ఎన్నికల ఉల్లంఘన, అసంఘిక కార్యక్రమాల నివారణ, పోలీస్ భద్రత ప్రణాళిక, భారీ గేట్ల ఏర్పాటు**






**జ్యోతి నగర్ నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
23-రామగుండం నియోజవర్గ పరిధిలో నవంబర్ 30న పోలింగ్ డే కి సంబంధించి రిటర్నింగ్ కార్యాలయం నందు ఏర్పాట్లను లిఎన్నికల సాధన పరిశీలకులు రాజేష్ సింగ్ రాణాలిపరిశీలించారునవంబర్ 29 ఈరోజు రామగుండం రిటర్నింగ్ కార్యాలయం నందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ తరలింపు ఏర్పాట్లను సందర్శించారు.రామగుండం రిటర్నింగ్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్, ఏర్పాట్లను సందర్శించి పలు సూచనలను ఆదేశాలు చేసారు. ఈవీఎం పరికరాల తరలింపు, వాటి మూమెంట్ కు సంబంధించి పోలింగ్ కేంద్రాల యందు, రిటర్నింగ్ కార్యాలయం నందు పోలీస్ ,భద్రత కు భారీ గేట్లను ఏర్పాటు చేయాలని దిశ నిర్దేశం చేశారు.రిటర్నింగ్ కార్యాలయం నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద గల సీ.ఆర్. పి.ఎఫ్. మహిళా బృందాలతో మాట్లాడి ఈవీఎం పరికరాల తరలింపు సమయం లో క్యూ పద్ధతి లో ప్రతిష్టమైన భద్రత గా ఉండాలని నియమాలు సూచించారు.రిటర్నింగ్ కార్యాలయం ఆవరణలో టెంట్,కుర్చీలు,లైటింగ్ ఏర్పాట్లు, గుర్తింపు పొందిన వాహనాలను ప్రణాళిక ప్రకారం ఉపయోగించి తరలించాలని, పోలింగ్ కేంద్రాల యందు మౌలిక వసతులు, పోలింగ్ స్టాఫ్ కు ఆహారం, త్రాగునీరు సమయం ప్రకారం అందించాలని, సదుపాయాల యందు లోపాలు రాకుండా ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు ఏర్పాటు, నీటి సౌకర్యం , ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.నవంబర్ 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లను తరలిస్తారని, నవంబర్ 30న రాత్రి సమయంలో పోలీస్ ఎస్కార్ట్ తో కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్లను తరలించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు చేయాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా క్షేత్రస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తు ఉండాలని సూచించారు.అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించెల చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ,ఏఆర్ఓ కుమారస్వామి, నోడల్ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ లు, సంబంధిత అధికారులతోలి మాట్లాడి పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించండి అబివృద్ధి చేసి చూపిస్తాం

**మాజీ ఎంపీ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 28 (అక్షరం న్యూస్)**
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నాగర్ కర్నూల్ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో దిగిన కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి ప్రజలను కోరారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి చేరుకున్నవారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో బుడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం వారికి మేలు చేసే విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశామని కానీ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంగతి మరచి బి ఆర్ ఎస్ కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బి ఆర్ఎస్ ఎన్ని కుతంత్రాలు చేసిన ప్రజల హృదయాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని బలంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా సౌకర్యం, యువతకు రెండు లక్షల ఉద్యోగాల వరకు భర్తీ చేస్తామని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తామని పెళ్లి చేసుకున్న మహిళలకు లక్ష రూపాయలనగదుతో పాటు తులం బంగారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొని మాట్లాడారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి


## సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తా శివసేన ఎమ్మెల్యే అభ్యర్థి గౌట గణేష్

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 28 (అక్షరం న్యూస్)
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శివసేన పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గౌటే గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించరు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ప్రభుత్వాని గద్దె దించేంతవరకు పోరాటం చేస్తామని శివసేన పార్టీ పరంగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తం అమర వీరుల త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునం వచ్చిన తెలంగాణ దొరల తెలంగాణగా మారింది అన్నారు.రైతులు. విద్యార్థుల.కార్మిక కర్షక ఆత్మహత్యలతో గ్రామ సర్పంచుల ఆత్మహత్య లతో తెలంగాణ రాష్ట్రం ముందుంది. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్స్ దళిత బంధు బీసీ బంధు గృహ లక్ష్మి దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేని పరిస్థితిలో బి ఆర్ ఎస్ పార్టీ ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టులు కమిషన్ల తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏం లేదని అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే శివసేన పార్టీ బలపరిచ అభ్యర్థి కి సంపూర్ణ మద్దతు తెలిపి షాప్ బాక్స్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఎన్టిపిసి కృష్ణానగర్ అన్నపూర్ణ కాలనీలో డిప్యూటీ మేయర్ విస్తృత ప్రచారం

**జ్యోతి నగర్ నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఎన్ టి పి సి కృష్ణానగర్ ఏరియాలో మంగళవారం టిఆర్ఎస్ అభ్యర్థి కోరుకొండ చందర్ విజయాన్ని కోరుతూ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేకం ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటించారు కృష్ణానగర్ లోని అన్ని వీధుల్లో పాదయాత్ర నిర్వహించి ఇంటి ఇల్లు తిరిగి చందర్ కు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రంగు శ్రీనివాస్ ఎదునూరి పర్వతాలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు



## పాలేరులో బిఎస్పీని గెలిపిద్దాం.
### రూరల్ ఇంచార్జ్ బాలరాజ్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 28 /అక్షరం న్యూస్ :/**
ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో ఇంటింటికి బిఎస్పి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ బచ్చలకూరి బాలరాజు విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువులతో అల్లాడుతున్న పాలేరుని అభివృద్ధి బాట పట్టించడానికి మన బహుజనుల బ్రతుకులను మార్చడానికి అసెంబ్లీలో పాలేరు ప్రజల గళం వినిపించడాకి మనకి విద్య ఉద్యోగం ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజ్యాధికారాన్ని అందించడానికి పాలేరు బిఎస్పి అభ్యర్థి డాక్టర్ అల్లికటేశ్వర రావు గెలిపించాలని అన్నారు. ప్రజలు అత్యధికంగా ఆదరించి ఈ అగ్రవర్ణ నాయకులను తిప్పి కొట్టడానికి మన బీసీ బిడ్డగా వచ్చాడు మన బతుకులు కాలరాచిన మన అధికారాన్ని దూరం చేసిన పార్టీలను ఓడిద్దాం మన రిజర్వేషన్లు గండి కొట్టి దొడ్డిదారి రిజర్వేషన్లు తెచ్చిన పార్టీలను ఓడిద్దాం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎ%శీ% కావాలంటే పాలేరు లో మన బిడ్డని గెలిపించుకోవాల్సినంత అవసరం ఎంతైనా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో వీరస్వామి వెంకన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల సందర్భంగాశాంతి భద్రతలను పరిరక్షించాలని...
## పోలీస్ కవాతు నిర్వహించిన..సిఆర్పిఎఫ్ బెటాలియన్ పోలీసులు..

**పోలీస్ కవాతు లో పాల్గొన్న వైరా సీఐ ఎన్. సాగర్ ఎస్సై మేడా ప్రసాద్ పోలీస్ సిబ్బంది..**



**ఖమ్మం/ వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించాలని వైరా సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ పోలీసులు ఎంపీ స్టేట్ పోలీసులు పోలీస్ కవాతు నిర్వహించారు. పోలీస్ కవాతులో వైరా సీఐ సాగర్ ఎస్సై మేడా ప్రసాద్ సిఆర్పిఎఫ్ పోలీస్ ఎంపీ స్టేట్ పోలీసులు పాల్గొన్నారు వైరా టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో ఈవీఎం బాక్సులు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లను యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఎన్నికల సామాగ్రిని తరలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వెయ్యి మంది పోలీసులను ఏర్పాటు చేసినట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

## రవిశంకర్ తట్ట బుట్ట సదురుకో
### కనకం వంశీ డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో,28 నవంబర్ (అక్షరం న్యూస్):**
మల్యాల మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కనకం వంశీ మాట్లాడారు చొప్పదండిలో సుంకే రవిశంకర్ ఖేల్ కథమైందని తట్ట బుట్ట సదురుకోవాల్సిందేనని అన్నారు చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ను గెలిపించాలని మల్యాల మండలంలో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు రవిశంకర్ దోసుకున్నది దాచుకోవడానికి దారి చూసుకోవాల్సిందేనని అన్నారు నవంబర్ 30వ తేదీన జరుగు ఎన్నికలలో నిజోకవర్గం లోని ప్రజలకు డాక్టర్ మేడిపల్లి సత్యమును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమం లో సర్వాపూర్ మాజీ సర్పంచ్ చెక్క బండి అనసూయ రవీందర్ రెడ్డి, రామడుగు మాజీ ఎంపీపీ తడగొండ హనుమంత్ కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ తడగొండ నర్సింగ్ బాబు లక్ష్మం పూర్ మాజీ సర్పంచ్ జింక రామచంద్రారెడ్డి యువ నాయకుడు శనిగరపు కిరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అనేది బాధ్యత
### - సామాజిక సేవకుడు గొల్లపెల్లి నరేష్

**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 28( అక్షరం న్యూస్ )**
ఓటు తో నేతల తల రాతలు మార్చవచ్చని,ఓటు భారత రాజ్యాంగం మనకు కలిపించిన హాక్కని, ఐదేళ్లకు ఒకేసారి వచ్చే ఈ ఓటు అనే వజ్రాయుధం ద్వారా సమర్థ వంతమైన నాయకుణ్ణి ఎన్ను కొని సమ సమాజ నిర్మాణంలో మన వంతు పాత్ర పోషించవచ్చుని,ఓటు హక్కు ను వినియోగించినపుడే మనకు ప్రశ్నించే హక్కు ఉంటుందని సామాజిక సేవకుడు గొల్లపెల్లి నరేష్ అన్నారు. అంతే కాకుండా డబ్బుకు, మద్యానికి మీ విలువైన ఓటు అమ్ము కోకండని,మీరు వేసే ఓటు వల్ల నియోజక వర్గ అభివ్రుది,మీ కుటుంబ భవిష్యత్ ఆధార పడి ఉంటుందని ఓటు అనేది హక్కు కాదు మన బాధ్యత . 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు నవంబర్ 30 తారీకు న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఓటుహక్కును విని యోగించుకుని,తమ ప్రాంత అభివృ్థి లో పాలుపంచుకోవాలని సామాజిక సేవకులు నరేష్ తెలియ చేశారు.



# పరకాల గడ్డ గులాబీ అడ్డ ధర్మన్న మాయమైన పరకాల

**ధర్మన్నకి జై కొట్టిన పరకాల ప్రజలు..**
**గుండాలకు పరకాలలో చోటు లేదు..**
**పరకాల నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం..**
**గ్యారెంటీ అంటే పేదోడి బతుకులు మార్చాలి,బాండ్ పేపర్ కాదు..**
**పరకాలలో భారీ ర్యాలీ నిర్వహించిన చల్లా ధర్మారెడ్డి..**



**హన్మకొండ జిల్లా /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**
బి.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో వేలాది సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని పరకాల బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పరకాల నియోజకవర్గానికి ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం.పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ను సిఎం కేసీఆర్ సహకారంతో సాధించుకున్నాం.దేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమను మన పరకాల నియోజక వర్గంలో ఏర్పాటుచేసుకుని సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించు కోనున్నట్లు తెలిపారు.దేశంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు.వారి పాలన చేస్తున్న రాష్ట్రాలలో రూ.600 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెప్తున్న దొంగ గ్యారెంటీలను ప్రజలు నమ్మరని అన్నాడు. బాండ్ పేపర్,దొంగ ప్రమాణాలు చేసిన నమ్మే రోజులు పోయాయని అన్నాడు.సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 పెన్షన్ ఇస్తూనే ముందు రోజుల్లో 5000 అందిస్తామని తెలిపాడు.దేశంలో ఏ రాష్ట్రంలో రైతు బంధు లేదు మన రాష్ట్రంలో తప్ప.రైతులకు బరోసా కల్పిస్తూ వారికి అండగా నిలిచి పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్.ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల బీమా,తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తాం.
దళిత బంధు విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలువిని ఆందోళన పడొద్దని,విడతల వారికి అందరికీ దళిత బంధు వర్తింప చేస్తామని తెలిపారు.డిసెంబర్ 15 వ తేదీన ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ లో 11,000 ఉద్యోగాలు ఇస్తున్నామని ఇందులో మహిళలకు,యువతకు ప్రధాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నాడు.తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీల నాయకులు గ్రామాల్లో ఓట్లకోసం వస్తె తెలంగాణకు ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని అన్నారు.
నర్సంపేట,హనుమకొండలో మనిషి పరకాలలో ఎలా చెల్లుతాడని అన్నాడు.పరకాల నియోజకవర్గం అంటే నాకు ఇష్టంలేదని బలవంతంగా వచ్చానని చెప్పిన రేవూరి మాటలు ప్రజలు విన్నారని అన్నాడు.గడిచిన పది ఎండ్లు బలగం పెంచుకున్న మీ కష్ట నష్టాల్లో మీకు తోడుగా ఉన్నాను.
మీసాలు తిప్పినోడు , తొడలు కొట్టినోడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు.మోదీ అధికారంలోకి రాగానే నల్లధనం వెనిక్కి తీసుకువస్తామని,ఆ నల్లధనం ప్రతి ఒక్కరికి రూ.15 లక్షలు ఇస్తామని ఆ పైసలు ఎక్కడికి వెళ్ళారు అని ప్రశ్నించాడు.ఎన్నికలు రాగానే దొంగ వాగ్దానాలు చెప్పడం ఆ రెండు పార్టీలకు అలవాటేనని అన్నారు. నేడు రాష్ట్రంలో కేసీఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసాం.మీ కొడుకుగా మీ కుటుంబ సభ్యుడిగా గడిచిన 10 ఏండ్లలో నేను ఉన్నాను.
రేవూరి గుండాలను వెనక పెట్టుకొని తిరుగుతున్నాడు.
ఆనాడు నీళ్లు లేక ఇబ్బంది పడ్డ రోజులు మరవకూడదని,నేడు మీ గడప దగ్గరకు గోదావరి నీళ్లు వచ్చాయి..బీజేపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి..ప్రతి పేదవాడికి ఆరోగ్య పరమైన సమస్యలు కోసం రూ.15 లక్షల రూపాయల వరకు ప్రభుత్వమే భరిస్తుంది.
మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ డ్యూటీలో చనిపోయిన హెూం గార్డ్ కుటుంబాన్ని ఆదుకోవాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో,28 నవంబర్ (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేటీఆర్ మినిస్టర్ జిల్లా ఆధీనంలో పోలీస్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు, అలీ బిన్ సయీద్ ఐడి నెంబర్ 0691, ఫోన్ నెంబర్ 7901108791, అను నతను ఇంటి నం,1-1-130/ఎ ఖలీల్ పుర, షాహ్ సాబ్ స్ట్రీట్ కు చెందిన కరీంనగర్ పట్టణ స్థానికుడు, ఎలక్షన్ డ్యూటీ లో చనిపోయినారు. భార్య ఇద్దరు చదువుకుంటున్న మైనర్ పిల్లలు కుమారులు, భార్య గృహిణి ఎలాంటి ఆధారం లేని నిరుపేదలు, ప్రభుత్వాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

40నుంచి 50 మంది దాకా ఇలాగనే ఇలాగానే ప్రతి జిల్లాలో 30 నుంచి 40 హెూంగార్డ్స్ చనిపోయిన వారు ఉన్నారు. చనిపోయిన అతని భార్య పిల్లలు రోడ్డు మీద పడ్డ జీవితం వాళ్లని ఆదుకునే పరిస్థితుల్లో వారి కుటుంబాల్లో ఎవ్వలేరు, వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు, 2014 సంవత్సరం నుండి టిఆర్ఎస్ పార్టీ అధికారం లో వచ్చిన అప్పటినుంచి హెూంగార్డుల వ్యవస్థ అతి ఘోరంగా మారినది 317 జీవో తీసి వాళ్ళని గత 8 సంవత్సరాల విధులు నిర్వహిస్తున్న వాళ్లకి ట్రాన్స్ఫర్ లేకుంటా వాళ్లకి ఇబ్బంది పెట్టి వాళ్ళని ఇబ్బందికి గురి చేస్తూ వాళ్లను అతి ఘోరంగా ఇబ్బందులకు గురి చేస్తున్న తెలంగాణ గవర్నమెంట్ టిఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చాక వాళ్ళని రెగ్యులరేషన్ చేస్తామని చెప్పి చేయలేదు హెూంగార్డు ఉద్యోగం చేస్తున్నప్పుడు అతను చనిపోతే అతనికి 30 వేల రూపాయలు ఇచ్చేసి చేతులు దుమ్ముకుంటున్న బి ఆర్ ఎస్ గవర్నమెంట్ వాళ్ళ భార్య పిల్లలు రోడ్డుమీద పడేస్తున్న టిఆర్ఎస్ గవర్నమెంట్ చనిపోయినప్పటి నుంచి ఎలాంటి వాళ్లకి బెనిఫిట్స్ లేవు ఉద్యోగం చేయించినంతగా చేయించుకుని వాళ్లకి రోడ్లమీద పాలు చేస్తున్నారు వాళ్ళ ఫ్యామిలీని పిల్లలుని రోడ్డు మీద పారేసిన తెలంగాణ గవర్నమెంట్,
తెలంగాణ ఎలక్షన్ కమిషన్ కు వినతి పత్రం
తెలంగాణ స్టేట్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెూంగార్డ్ ఎలక్షన్ డ్యూటీ లోవిధుల్లో చనిపోయినారు అతనికి ఎలక్షన్ కమీషన్, ఎక్స్ గ్రేషియా మరియు బెనిఫిట్స్ మంజూరు చేయాలని విన్నపము. అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాము. వాళ్ల పిల్లలకి చదువు గురించి ఏమైనా బెనిఫిట్స్ చేయాలని ఎలక్షన్ కమిషన్ను కోరుతున్నాము, సంబంధిత శాఖలకు విన్నవించుకోవడం జరిగిందని, ఎండి లయీఖ్, షాహిన్ షాహ్ తదితరులు తెలిపారు.

## విశాల్ భవన్ లో ప్రతికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన పశ్చిమ అభ్యర్థి. నాయిని

**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**
హన్మకొండ విశాల్ భవన్ లో ఈ రోజు ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవనందుకు క్షమించండి, డిసెంబర్ 1 నుండి మీ అందరినీ కలుస్తాను.ఒక స్వతంత్ర అభ్యర్థి తన ప్లాట్ను ప్రస్తుత ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ బృందం ఆక్రమించడాన్ని చూసి చాలా బాధపడ్డాను.బీఆర్ఎస్తో బీజేపీ చేతులు కలపడం చాలా బాధాకరం.నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కృషి చేస్తానని, భూకబ్జాలు ఉండవని, గూండాయిజం ఉండదని హామీ ఇస్తున్నాను.డిసెంబర్ 3 నుంచి నియోజకవర్గ ప్రజలందరు ప్రశాంతంగా నిద్రించవచ్చని హామీ ఇస్తున్నాను.కే.సి.ఆర్ ఏ మొఖం పెట్టుకొని వరంగల్ కు వచ్చాడు.గత 10 సంవత్సరాల నుండి అమలు చేయని హామీలు ఇప్పుడు ఏం చేస్తాడు.
కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలు అయిపోగానే ముఖం చాటేస్తారు.రింగ్ రోడ్ ఏది మాస్టర్ ప్లాన్ రెడీ అయ్యాక కూడా ఇంకా రిలీజ్ చేయ్యకుండా అడ్డుకున్నారు.ప్రజలు ఎవ్వరు మీ మాట వినే పరిస్థితి లేదు అన్నాడు.హన్మకొండలో ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ మరియు అతని అనుచరులు నగరంలో విపరీతంగా భూకబ్జాలు చేసారు.సెటిల్ మెంట్ల పేరుతో భూములు ప్రజలను భయభ్రాంతులను చేసి భూములు లాకుంటున్నారు.నాలుగు సార్లు ఎం.ఎల్.ఏ.గా ఉండి ప్రజలకు ఏం చేసావు, నగర అభివృద్ధి కుంటుబడింది.కమీషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లను పనులు చేసుకోనివ్వకుండా వరంగల్ నగర అభివృద్ధిని అడ్డుకున్నాడు.అభివృద్ధిపై నిలదీస్తే మా కార్యకర్తలపై దాడులకు చేసి భయభ్రాంతులను చేసున్న ఈ ఎం.ఎల్.ఏ. మనకు అవసరమా ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా ప్రజలు విద్యావంతులు మేధావులు మీరు గమనించాలని అన్నాడు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మనమందరం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నాడు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు,తొగరు జగన్మోహన్ రెడ్డి, నల్లా మహాత్మ, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం రామాలయంలో స్పెషల్ బిచ్చగాడు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 28 /అక్షరం న్యూస్ :**
అందరి బిచ్చగాళ్లకు ఈ స్పెషల్ బిచ్చగాడికి చాలా తేడా ఉంది. అందరూ మెట్ల కింద ఆలయం బయట మాత్రమే బిక్షం ఎత్తుకుంటారు కానీ స్పెషల్ బిచ్చగాడికి ఆలయంలో పనిచేసే సిబ్బంది అండదండలు ఉన్నాయి. ఈ బిచ్చగాడు ఆలయంలోపల అన్ని ప్రదేశాలు తిరుగుతూ ఉంటాడుఅందరి సిబ్బందితో మాట్లాడుతూ ఉంటాడు. ఆలయం పైన కూడా ఎక్కడపడితే అక్కడ భక్తులను డబ్బులు అడుగుతూ ఉంటాడు. కానీ అందరి బిచ్చగాళ్ళకు అలా ఉండదు ఇతని ఒక్కడికే ఎంట్రీ ఎందుకంటే, ఇతను ఆలయ సిబ్బందికి టిఫిన్లు వాటర్ బాటిల్ సప్లై చేస్తుంటాడు. కొంతమందికి పాన్ పరాగ్ లు కూడా తెచ్చి ఇస్తుంటాడు.అందుకే ఆలయం లోపలికి బయటికి తిరుగుతుంటాడు.ఆలయ సెక్యూరిటీ భక్తులను గేటు దగ్గర ఆపుతారు గాని ఈ స్పెషల్ బిచ్చగాడిని మాత్రం ఎవరూ ఆపరు. ఇంకో సంగతి ఏంటంటే ఈ బిచ్చగాడు కొంతమంది సిబ్బందికి ముడుపులు కూడా సమర్పిస్తాడని సమాచారం. అందుకే లోపలికి రానిస్తారని తెలుస్తోంది. ప్రతిరోజు ఆలయంలోని ప్రధానాలయం చుట్టూ లక్ష్మీ తయారమ్మ వారి గుడి దగ్గర, నిత్య కళ్యాణం దగ్గర అన్ని ప్రాంతాల్లో రౌండ్లు కొడుతూ ఉంటాడు.

## ఓటరులో చైతన్యం పెంచేందుకే ఫ్లాగ్ మార్చ్




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 28/ అక్షరం న్యూస్:**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం లో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా.. వారిలో మనో ధైర్యం నింపేందుకు భద్రాచలం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, 141 బెటాలియన్ కి చెందిన సీఆర్పీఎఫ్ బలగాలతో మంగళవారం భద్రాచలం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నుంచి పట్టణం లోని ప్రధాన కూడళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం నింపి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మావోయిస్టులు, ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నందున, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం, నైతికతను పెంచుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కచ్చితంగా మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుందని, పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, ఎన్నిక ప్రక్రియ పట్ల సానుకూల సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ ఐ లు మధుప్రసాద్, పి వీ ఎన్ రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, అదనపు ఎస్ఐ లు హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మావోయిస్టుల దుశ్చర్య

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 28ు-**
మండలంలోని పూసుగూప్ప గ్రామంలో మావోయిస్టులు దుశ్చర్య కు పాల్పడ్డారు. ధాన్యం లోడుతో ఉన్న లారీని అ మావోయిస్టు అడ్డగించి ధాన్యాన్ని కిందకు దించి ఖాళీ లారీని దగ్ధం చేశారు. ఎన్నికలను పరిష్కరించాలని ఇప్పటికే మావోయిస్టు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ సంఘటన జరగడంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతేకాకుండా సాయంత్రం ఏడు గంటల నుండి పూసుగుప్ప లోని సిఆర్పిఎఫ్ క్యాంపు పై కాల్పులు జరుపుతున్నారు.



# ప్రజా సేవకున్ని నిరంతరం మీ సేవలో ఉంటా

- ప్రతి ఒక్కరికి చేతులెత్తి మొక్కుతున్న
- అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం..
- 24 గంటలు నా ఇంటి తలుపులు తెరచి ఉంచుతా..
- నా భవిష్యత్తు మీ చేతిలో ఉంది
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా బ్యూరో,28 నవంబర్ (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,పురుమల్ల శ్రీనివాస్ అన్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భం గా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలన తో విసిగి పోయిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే పేద వానికి మేలు జరుగుతుందని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. అందుకే అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేస్తామని తెలిపారు. నియోజక అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతానని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అవినీతికి తావు లేకుండా సేవలందిస్తానని చెప్పారు. 24 గంటలు తన ఇంటి తలుపులు తెరిచి ఉంచుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు.

నేను కరీంనగర్ లో పుట్టిన,ఇక్కడే పెరిగిన, నా కట్టె కాలేవరకూ మీతోనే ఉంటా, ఈ మట్టిలోనే కలిసిపోతా మీరే నా కుటుంబం నా భవిష్యత్తు మీచేతిలోనే పెట్టిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి మీ సేవ చేసుకుంటా అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ప్రజలను అభ్యర్థించారు. అధికారపార్టీ నాయకులు డబ్బును నమ్ముకుంటే నేను ప్రజలను నమ్మకున్ననాని మిమ్మల్ని నమ్ముకున్నని అన్నారు..నేను మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అన్నింటికీ అందుబాటు లో ఉండే వ్యక్తిని మీతోనే ఉంటా మీ మధ్యనే నడుస్తాన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండన్నారు. నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. విద్య ,వైద్యం, న్యాయం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య నిర్మాణానికి నాంది పలుకాలని అన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచేలా కృషి చేస్తూ రాబోయే తరాలు నిరుద్యోగ నిర్మూలన నుండి విముక్తి చేస్తామన్నారు. విద్య, వైద్యం పూర్తిగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటా అని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సమాన స్థాయి కల్పిస్తామని అన్నారు. పెరుగుతున్న ధరలని కట్టడి చేస్తామన్నారు. ప్రజలందరూ మార్పు కోసం చూస్తున్నారు ఓటు తోనే మార్పు కోరుకుంటున్నారని చేతి గుర్తుకు ఓటు తోనే సాధ్యం అవుతుందని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా ఉంటూ భావి భారత నిర్మాణానికి అవకాశం కల్పిస్తారని ఆశించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛంద%శీ%గా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించి భారీ మెజార్టీతో నన్ను గెలిపించడానికి నియోజకవర్గ ప్రజానికం అందరూ నాకు సహకరిస్తారని అన్నారు.

# మోటార్ సైకిల్ ర్యాలీతో సత్తా చాటిన సిపిఎం

**500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించిన సిపిఐఎం శ్రేణులు**

**భద్రాచలంలో సీపీఎం విజయం ఖాయమైంది..మాజీ ఎంపీ మీడియం బాబురావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ :**

నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన మంగళవారం నాడు భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో సిపిఐఎం పార్టీ సత్తా చాటింది. ఇప్పటికే వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం మండల కేంద్రాలలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి యువతలో జోష్ నింపిన సిపిఐఎం పార్టీ భద్రాచలం పట్టణంలో కూడా చివరి రోజున భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 500 మోటార్ సైకిల్ తో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూభద్రాచల నియోజకవర్గంలో సిపిఐఎం గెలుపు ఖాయం అయిపోయిందని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గం ప్రజలు ఎంతో చైతన్యవంతులని తమ విలువైన ఓటుని నోటుకు అమ్ముకునే పరిస్థితి లేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ మూడో తారీఖున ఎర్రజెండా ముద్దుబిడ్డలు గెలుపు ఉత్సవాలు నిర్వహించుకునేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజవర్గంలో కారం పుల్లయ్య గెలిస్తే సున్నం రాజయ్య కుంజా బొజి ల పాలన మరోసారి పునరావృతం అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే మండల కేంద్రాలలో కార్యకర్తల కృషితో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా గ్రామ గ్రామాన నిర్వహించడం జరిగిందని భద్రాచలం పట్టణంలో కూడా 20 వార్డు పరిధిలో ప్రతి ఇంటికి కలిసి గతంలో సిపిఐఎం పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించామని ఆయన తెలియజేశారు. భద్రాచల నియోజవర్గ ప్రజలు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలతో విసిగి చెంది ఉన్నారని ఖచ్చితంగా ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థి కారం పుల్లయ్య ని గెలిపించి అసెంబ్లీకి పంపించి తీరుతారని అన్నారు. భద్రాచలం పట్టణంలో కరకట్ట సమస్యతో పాటు డంపింగ్ యార్డ్ సమస్య ఐదు పంచాయతీల సమస్యలను కారం పుల్లయ్య గెలిచిన మొదటి దఫలోనే పరిష్కారానికి పోరాటాన్ని ప్రారంభిస్తామని మీడియం బాబురావు స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రచారంలో వెనుకబడ్డ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు డబ్బుతో ప్రలోభ పెట్టి గెలవాలని ప్రయత్నాలు ప్రారంభించాయని విమర్శించారు. ఎవరిని కుయుక్తులు పన్నిన భద్రాచల నియోజకవర్గంలో సిపిఐఎం గెలుపు ఖాయం అయిపోయిందని స్పష్టం చేశారు. స్థానిక మార్కెట్ కమిటీ యాడ్ నుండి ప్రారంభమైన ఈ ద్విచక్ర వాహన ర్యాలీలో అగ్రభాగాన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ ఏజే రమేష్ సీనియర్ నాయకులు జయశంకర్ రావు ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తను ఉత్సాహపరుస్తూ పట్టణంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక బి రమేష్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ కే సత్య లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు చుక్కా మాధవరావు జి లక్ష్మీకాంత్ కే శ్రీను రత్నం ఏ జై గౌతమి తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించి క్రమశిక్షణగా ఒక క్రమపద్ధతిలో ద్విచక్ర వాహన ర్యాలీని విజయవంతంగా ముగించారు

# భద్రాచలం గడ్డపై పొదెం వీరన్నదే విజయం అని చూపించిన కాంగ్రెస్ శ్రేణులు.

**కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరన్న విజయాన్ని కోరుతూ కాంగ్రెస్, టీడీపీ, సిపిఐ పార్టీల శ్రేణులు 10,000 మందితో భద్రాచలం పట్టణంలో భారీ ర్యాలీ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ :**

పట్టణ నాలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన కొమ్మునృత్యం,భద్రగిరి నేలలో పొద్దుపొడుపు లాగా వచ్చే పొదెం వీరన్న అంటూ పాటతో ముందుకు సాగిన భారీ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కోరుతూ భద్రాచలంలో 10,000 మంది కాంగ్రెస్,టీడీపీ,సిపిఐ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ భారీ ర్యాలీలో మిత్రపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు భద్రాచలం ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రత్యర్థి పార్టీ నాయకులకు ఆలోచనకు అందని రీతిలో కాంగ్రెస్ నాయకులు ఈ భారీ ర్యాలీని నిర్వహించారు ఈ భారీ ర్యాలీలో ఛత్తీస్గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా ,మాజీ ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ల్లయ్య నాయక్ పాల్గొన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఈ భారీ ర్యాలీ ద్వారా వీరయ్య గారు ప్రజలతో మాట్లాడుతూ.భద్రాచల ప్రాంత అభివృద్ధి,భద్రాచల నియోజకవర్గంలోని సమస్యలు పూర్తిగా నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని.....

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భద్రాచల ప్రాంత సమస్యలు తీరతాయని, ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భద్రాచల నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించారని. భద్రాచల నియోజకవర్గ ప్రజలను టిఆర్ఎస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలుగా భద్రాచల ప్రజలను గుర్తించడం లేదని.పార్టీ అభ్యర్థిని రెండుసార్లు కూడా వారి కపట హామీలను నమ్మకుండా ఓడించటంతో ఈ నియోజకవర్గంలో కేసీఆర్ పగబట్టి అభివృద్ధి నిధులు ఇచ్చే విషయంలో కానీ. రాములవారికి పట్టు వస్త్రాలు ముత్యాలమురాలు తీసుకొచ్చే విషయంలో మొండిగా వ్యవహరించారని. పదేళ్ల కాలంలో ఏ రోజు కూడా భద్రాచలం ప్రాంత సమస్యలపై బిఆర్ఎస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ ప్రాంత సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ప్రాంత అభివృద్ధి చేసే విషయంలో చొరవ చూపలేకపోయారని కానీ ఈరోజు ఎన్నికలు వచ్చేసరికి ప్రజల ఓట్లు దండుకునేందుకు, మాయమాటల చుట్టూ పల్లెల్లో తిరుగుతున్నారని. ఇలా పార్టీలు మార్చి మాయమాటలు చెప్పే వారికి బుద్ధి చెప్పాలంటే, నమ్మి మీరు ఓట్లు వేసినందుకు మీ నమ్మకాన్ని పంపు చేయకుండా వారి డబ్బుకి కానీ, వారిస్తానన్న పదవులకు గాని ఆశపడి పార్టీ మారకుండా మీకోసం నిబద్ధతతో మీలో ఒక్కడిగా ఉన్న నన్ను మరొకసారి గెలిపించుకుని ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రజలను కోరారు.పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలన అంతం అవ్వాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి. ఈనెల 30వ తారీఖున జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న నా ఎన్నికల గుర్తు హస్తం గుర్తు, బ్యాలెట్ బాక్స్ లో సీరియల్ నెంబర్ 5 లో హస్తం గుర్తు సింబల్ మీద మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ భారీ ర్యాలీలో.... టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, తమ్మల్ల వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార తరుణ్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,బంధం శ్రీనివాస్ గౌడ్, బత్తుల తిరుపతయ్య, పట్టణ ఓబిసి సెల్ సూరంపూడి రాంప్రసాద్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాస మల్ల రాము,టిడిపి నాయకులు కుంచాల రాజారామ్, ఎస్.కె అజీమ్, కోనేరు రాము, కంభంపాటి సురేష్, అబ్బినేని శీను, తాళ్లూరి చిట్టిబాబు,మాజీ సర్పంచ్ బూక్యా శ్వేత,భూక్య వీరన్న,మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి,పందాల సరితా, తుమ్మల రాణి, బొంత రమణ,మద్దేటి జయ, పుట్ట జానకిరాణి, జగ్గా కుమారి, గౌరీ, రూపా దేవి, రాగం సుధాకర్ మాగాపూ రాజు,శిలం రామ్మోహన్ రెడ్డి,రామకృష్ణ,కాంగ్రెస్, టీడీపీ, సిపిఐ పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల కోసమే కాదు... ఓటర్లలో చైతన్యం కోసమే నా ప్రయత్నం...

**ప్రజల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు.**

**ఓటు పై ప్రజలలో అవగాహన కల్పించాలి. ఓటు భవిష్యత్తుకు బంగారు బాట.**

**ఓటు కోసం ప్రలోభాలకు గురికాకండి. భవిష్యత్తును పాడు చేసుకోకండి.**

**అవినీతి రాజకీయాల అంతం కోసం నా పోరాటం.**

**సమ సమాజ నిర్మాణమే మా ధ్యేయం.బి సి వై పార్టీ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరిగిందని పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. బి సి వై పార్టీ రైతుల సంక్షేమం కోసం, యువజనులకు ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేస్తుందన్నారు. బీసీవై పార్టీ నుండి పోటీ చేసేది రాజకీయాల కోసం మాత్రమే కాదని, ప్రజలలో, ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చి అవినీతి లేని సమాజాన్ని నిర్మించేందుకు, నీతివంతమైన రాజకీయాలు చేసేందుకు అవగాహన, చైతన్యం కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వీటిలో గిరిజన, గిరిజనేతరుల సమస్యలే ప్రధానంగా నెలకొన్నయన్నారు. అనేక సంవత్సరాలుగా నెలకొన్న సమస్యను ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ఓట్ల కొరకే రాజకీయం చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఎవరి స్వప్రయోజనాల కోసం ఎవరు పని చేస్తున్నారో ప్రజలు ఆలోచించుకోవాలని ఆయన కోరారు. ఓటుకు నోటు, మద్యం ఇక అనేక రకాల ప్రలోభాలకు గురిపెట్టి కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే సంస్కృతి పెచ్చు మీరిందని, దీనిని అరికట్టేందుకు ఏర్పరచిన సంస్థలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు ఓటు వేసే ముందు నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించుకొని ఓటు వేయాలని ఆయన కోరారు. ఎవరికి ఓటు వేస్తే ప్రజల జీవితాలు మెరుగుపడతాయో వారికి ఓటు వేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. విజ్ఞులైన ఓటర్లు తమ అమూల్యమైన ఓటు నిజాయితీతో పని చేసే అభ్యర్థికి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వ్యక్తికి వేసి సుపరిపాలన అందించేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిగా కేసీఆర్

- ఎక్కడ చూసినా ఊపు.. ఉత్సాహం...
- మూడో తేదీన గులాబీ ప్రభంజనం ఖాయం..
- సిరిసిల్ల బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థి కేటీఆర్




**రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో/ నవంబర్ -28 (అక్షరం న్యూస్):**

ఎక్కడ చూసినా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు భ్రమరతం పడుతున్నారని 3వ తేదీన గులాబి ప్రభంజనం సృష్టిస్తుందని సిరిసిల్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సభలు,రోడ్ షోలు హాల్ మీటింగ్స్ లో కోట్లమందిని నేరుగా కలుసుకున్నాం అని వాళ్ల మనసు తెలుసుకున్నామన్నారు. అందరి మనసులో ఒకటే ఉందని ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేయాలని అని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ దాకా, బాసర నుంచి భద్రాచలం దాకా ప్రజలు ఒక వెల్లువలా తరలి వచ్చారన్నారు. ఎక్కడ చూసినా ఊపు, ఉత్సాహం..కేరింతలు, చిరునవ్వులతో..ఆట పాటలతో జనం నీరాజనం పట్టారని అన్నారు. ఒక పాజిటివ్ వైబ్రేషన్ కనిపించిందన్నారు. గులాబీ ప్రభంజనం ఖాయమని, ముచ్చటగా మూడోసారి గెలుపు తథ్యం అన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం పక్కా..!అని, కొత్త రికార్డులు నెలకొల్పడం..కొత్త చరిత్ర సృష్టించడం కేసీఆర్‌కు కొత్తకాదు..! అన్నారు. ప్రజల ఆశీర్వాదం..అభిమానంతో

సౌత్ ఇండియాలో వరుసగా మూడోసారి సీఎంగా

అరుదైన ఘనత కేసీఆర్ సాధించబోతున్నారని అన్నారు. విశ్వాసంతో చెబుతున్న విజయం మనదే అని, ఈ రెండు రోజులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయండని పార్టీ కార్యకర్తలకు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మాయా మశ్చీంద్రగాళ్ల ఫేక్ న్యూస్‌లను..ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టండన్నారు. తెగించి పోరాడి..తెచ్చుకున్న తెలంగాణను బాగుచేసునే బాధ్యతను ప్రజలు మాకు అప్పజెప్పారని అన్నారు.

మెదళ్లను కరిగించి..రక్తాన్ని రంగరించి, ప్రాణం పెట్టి పనిచేశామని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. దశాబ్దాల కష్టాలు..కన్నీళ్లు..బాధలు..వేదనలు తొలిగిపోవాలని తెలంగాణ ప్రజలు కడుపునిండా తిని కంటినిండా నిద్రపోయే రోజులు తీసుకురావాలని కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కసిగా కృషి చేసాం..ప్రేమతో పరిపాలన సాగించామన్నారు.

నీళ్లు..నిధులు..నియామకాలు ! ఉద్యమ నినాదాన్ని ఒక విధానంగా మార్చి ఆశలను..ఆకాంక్షలను నెరవేర్చుకున్నామన్నారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో

తెలంగాణ సోయితో విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని ఇటుక ఇటుక పేర్చి..పునర్ నిర్మాణం చేసుకున్నామన్నారు. కొత్త సంసారం కొత్త రాష్ట్రం

ఐనా..తెలివితో ఇల్లు సగబెట్టుకున్నం..సక్కదిద్దుకున్నమన్నారు. సంపద పెంచి..సకల జనులకు పంచి తక్కువ అప్పులు..ఎక్కువ ఆదాయం వుండే ఒక సంక్షేమ రాజ్యాన్ని...సరికొత్త నమూనాని దేశం ముందు వుంచామని అన్నారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్ లంగాణ కోసమే పుట్టిన పార్టీ..! తెలంగాణ ఇంటి పార్టీ తెలంగాణ సొంతపార్టీ అన్నారు. ఎవ్వడూ లేనినాడు..ఒక్కడే బయలుదేరి తెలంగాణే ఆశగా.. తెలంగాణే శ్వాసగా బతికి 14 ఏండ్లు పేగులు తెగేదాకా కొట్లాడి అవమానాలు, అవహేళనలు, వేయి దాడులు, లక్ష కుట్రలను ఎదుర్కొని, ఆఖరికి చావునోట్లో తలబెట్టి ఢిల్లీ మెడలు వంచి

స్వరాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ఉద్యమంలో కలిసి నడిచిన

సబ్బండ వర్ణాల సకల జనుల సమస్యలు, అవసరాలు, ఆశలు, ఆకాంక్షలు తెలిసిన వాళ్లం అని అందుకే..తెలంగాణ దృక్పథంతో...రీ ఓరియంటేషన్, రీ ఇన్వెన్షన్‌తో..ప్రజలే కేంద్రంగా....ప్రజా సమస్యల పరిష్కారమే కోసమే పని చేస్తున్నామన్నారు. ఇతివృత్తంగా కొత్త పంథాలో ప్రయాణం సాగించామని,

ఏకాగ్రతతో, పట్టుదలతో నిబద్ధతతో, చిత్తశుద్ధితో

అంతులేని జీనవ విధ్వంసం పాలైన తెలంగాణకు

జవజీవాలు నింపి సుజల సుఫల తెలంగాణగా తీర్చిదిద్దుకున్నామన్నారు. ఎక్కడ మొదలయ్యామో తెలియకపోతే ఎక్కడిదాకా వచ్చామో ఎక్కడికి పోతున్నమో అర్థంగాదన్నారు.

అందుకే అప్పుడు ఎట్లుండె తెలంగాణ..ఇప్పుడు ఎట్లైంది తెలంగాణ గుండెమీద చేయివేసుకోని ఆలోచన చేయండి..! అని ప్రజలను కోరారు. తెలంగాణ దుఖానికి సింబల్‌గా వున్న ప్రతి చిత్రం

మారిందా లేదా చూడండి. తెలంగాణ ముఖచిత్రం ఎంత మారిపోయిందో చూడండి.పాడుబడ్డ భూములు పాడుబడ్డ ఇండ్లు ఆకలి కేకలు, ఆత్మహత్యలు, వలసలు కరువులు, కర్ఫ్యూలు, ఎన్‌కౌంటర్లు కరెంట్ కోతలు, కటిక చీకట్లతో అల్లాడిన తల్లడిల్లిన తెలంగాణ ఇప్పుడెట్లుందో అందరికీ తెలుసన్నారు. ఇమ్మర్సగా విచారణ చేయండి. పాలమూరు వలసలు వలపోతలు ఆగిపోయినయా లేదా.. పక్కరాష్ట్రాల కూలీలు వచ్చి ..మనపొలాల్లో నాట్లు వేస్తున్నరా లేదా అన్నారు. ఆలోచించు ఆగంగాకు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. నల్లగొండ గుండె మీద ఫ్లోరైడ్ బండ దిగిపోయిందా లేదా,

విషం నీళ్ల పీడ విరగడై స్వచ్ఛమైన భగీరథ జలాలతో గొంతులు తడుస్తున్నాయా లేదా..? ఆలోచించు ఆగంగాకు అన్నారు. నేతన్నల ఆత్మహత్యలతో సిరిసిల్ల, ఉరిసిల్ల గా మారిన విషాదం ఆగిందా లేదా అని అన్నారు.

చేనేత కార్మికుడికి చేతినిండా పనిదొరికి మగ్గానికి మంచిరోజులు వచ్చినయా రాలేదా ఆలోచించాలని అన్నారు. దొంగ రాత్రి మోటర్లు పెట్టబోయి పాములు కుట్టి..షాకులు కొట్టి రైతన్నలు సచ్చిపోయిన పాడు రోజులు పోయినయా లేదా అన్నారు. 24 గంటల కరెంట్‌తో బోరు బావుల కింద రెండు పంటలు పండుతున్నది నిజమా కాదా..? ఆలోచించాలని కోరారు. ఎండిపోయి తాంబాలాలైన చెరువులు నిండుకుండల్లా గంగాళ్లాగా మారి మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నయా లేదా అన్నారు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాలతో గోదావరి కృష్ణా జలాలు మన పొలాల్లో గలగలా పారుతున్నది నిజమా..కాదా అన్నారు. నెర్రెలు బారిన నేలలు పచ్చని పంటలతో సస్యశ్యామలం కాలేదా..? ఆలోచించు అన్నారు.

# పభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఉద్యోగులకు రేపు వేతనంతో కూడిన సెలవు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం/ నవంబర్ 28/ అక్షరం**

ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున 29వ తేదీన సెలవు ప్రకటించినట్లు ఆమె పేర్కొన్నారు. 30వ తేదీన వ్యాపార సముదాయాలు, వివిధ పరిశ్రమలలో విధులు నిర్వహించే సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి

వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును పోలింగ్ రోజున గురువారం సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించి నట్లు చెప్పారు.



# పిట్లంలో హన్మంత్ షిండే ధూమ్ - ధామ్ ప్రచారం



మద్నూర్ /నవంబర్ 28(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజాక వర్గం బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే ఎన్నికల చివరి రోజు ధూమ్ -ధామ్ గా ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో హన్మంత్ షిండే కు మద్దతుగా అన్ని వర్గాల కార్యకర్తలు పెద్ద ఎత్తున చేర్కొని ప్రచారం లో పాల్గొనడం జరిగింది. ప్రచారంలో హన్మంత్ షిండే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమలతో జుక్కల్ నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పర్చడం జరిగిందని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ సహాకారం తో బంగారు తెలంగాణా గా తీర్చిద్దిడటం జరిగిందని తెలిపారు. గ్రామాలకు బిటి రోడ్ల సౌకర్యం కల్పించడం తో గ్రామాలకు మహర్దాషాలు ఏర్పడటం రవాణా సౌకర్యాలు కకల్పించడం జరిగిందని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు మేలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆసరా పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, వృద్యపా పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, రైతులకు 24గంటల ఉచిత కరెంటు, అమ్మబడి, మన ఊరు మన పాఠశాల ద్వారా మహర్ధషా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1,00116(ఒక లక్ష నూట పదహారు ) రూపాయలు ఆర్థిక సహాకారం, గొల్ల కుర్మలకు సబ్సిడీ ద్వారా గొర్రెల పంపిణి, దళిత బందు, బీసీ బందు, మైనారిటీ బందు, తదితర సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన విషయాన్నీ ఓటర్లను తెలియజేశారు. కావున అందరు నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలను నమ్మకుండా ఇప్పటి వరకు అభివృద్ధి పర్చిన బి. ఆర్. యస్. ప్రభుత్వం అభ్యర్థి హన్మంత్ షిండే కు కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని పిట్లం మండల ప్రజలను ఎన్నికల ప్రచారా భాగంగా కోరడం జరిగింది. ప్రచారంలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే తో పాటు మండల బి. ఆర్. యస్. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతికే



వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ నవంబర్ 28 అక్షరం న్యూస్/

ఖానాపురం మండలం దివ్యాంగులు సంఘం కాంగ్రెస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈమేరకు

ఖానాపురం మండల కేంద్రంలో సోమవారం జరిగిన దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గాడ్ధల జగ్గయ్య అధ్యక్షతన దివ్యాంగుల సమ్మెళన కార్యక్రమం జరిగింది.

దివ్యాంగులు ఏదుర్కోంటున్న పలు సమస్యలను వివరించారు. అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రతి దివ్యాంగుడికి పక్కాగృహం నిర్మించాలని కోరారు. సదరం క్యాంప్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇచ్చి ఫించన్ మంజూరు చేయాలన్నారు. దివ్యాంగులకు మండల కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. అందుకు మండల కాంగ్రెస్ కమిటి కాంగ్రెస్ అధికారం చేపట్టగానే దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యద్ల జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ యువజనసంఘం ఉపాధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ , దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి ఎండీ పాషా, ఉపాధ్యక్షులు ఎస్ కె. సులేమాన్ ,కుందనపెల్లి సుదర్శన్ , కోశాధికారి మద్దూరి మధు, కార్యదర్శి ఎస్ కె. సైదులు, నర్సంపేట దివ్యాంగుల కన్వీనర్ ఆకారపు శ్రీను, రాష్ట్ర దివ్యాంగుల సేవాసంఘము ప్రధాన కార్యదర్శి ఎస్ . వేణుగోపాల్

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటప్రసాద్ , కెల్లపు విష్ణు మూర్తి,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ , కాంగ్రెస్ ఖానాపురం గ్రామ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి, ముంజాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఎటు చూసినా జన సముద్రం..పూల వర్షంతో జోరుగా సాగుతున్న రాందాస్ నాయక్ ప్రచారం..

### అడుగడుగునా రాందాస్ నాయక్ కి జన నీరాజనం..



ఖమ్మం/ వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ మంగళవారం కారేపల్లి మండల మండల కేంద్రంలో రాందాస్ నాయక్ చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించి జనసంద్రంగా మారింది. వాడవాడల జననీరాజనాలతో రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారం చివర రోజు కావడంతో భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



# ప్రజాస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి..

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేసీఆర్ కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి..
- ఉధ్యమకారుల స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ కె.వి. కృష్ణారావు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన రావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కే.వీ కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా తల్లాడలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం స్కాములు, దోపిడీల పేరుతో రాష్ట్ర సంపదను దోచుకున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్, కేటీఆర్, కవిత కనుసనల్లోనే టీఎస్పీఎస్ లో లీకులు జరిగాయని, లంచాల ఇచ్చిన వారికే ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఒక్కరికి కూడా సరైన గుర్తింపు లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులకు పెద్దపీట వేసిందన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాలు, అమరవీరుల కుటుంబాలకు 25వేలు ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు.. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి కింద 5 లక్షల రూపాయలు ఇల్లు,రైతులకు 15వేల రైతు భరోసా,మహిళలకు ?4000 పెన్షన్ హామీలు అమలులో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ చైర్మన్ బచ్చల పద్మాచారి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు భూక్య రాంబాబు నాయక్, రాయల రాము, బట్టు రాజేందర్, షేక్ మస్తాన్, షేక్ మహ్మద్ మీరా,షేక్ నాగులమీరా, షేక్ అక్బర్,షేక్ నాగులమీర, దొడ్డ శ్రీనివాసరెడ్డి, నున్న రామారావు, పొట్టేటి బ్రహ్మ రెడ్డి, అడపా అనిల్, , పరుచూరి సురేష్ కృష్ణ, తుమ్మల పల్లి రామారావు, రావుల గోపి గౌడ్, సీతా కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# మధిర అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యం..

### టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

ఖమ్మం/ మధిర తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

మధిర అభివృద్ధి మల్లు భట్టి విక్రమార్కతో సాధ్యమవుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, టిపిసిసి మెంబర్ సేలం ప్రతాపరెడ్డి , మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి , బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి , అనుమోలు కృష్ణారావు , వేజెండ్ల సాయి , దేవరకొండ రాజీవ్ గాంధీ, తలుపు రెడ్డి నాగిరెడ్డి , కడియం శ్రీనివాసరావు , కంచర్ల వెంకట నరసయ్య , దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ, స్ట్రాటజీ నెంబర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ... 40 లక్షల మంది నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు తమ బాధ్యతగా స్వీకరించి 30వ తారీకున తమ కుటుంబ సభ్యులందరి చేత హస్తం గుర్తుపై ఓటు వేయించాలని, తద్వారా బి ఆర్ఎస్ అవినీతి, కుటుంబ, అహంకార పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు ప్రారంభిస్తామని తెలియజేస్తూ... భట్టి ని అఖండ మెజారిటీతో మధిర ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు.

# పూసుగుప్ప లో మావోయిస్టుల దుశ్చర్య





భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 28ు మండలంలోని పూసుగూప్ప గ్రామంలో మావోయిస్టులు దుశ్చర్య కు పాల్పడ్డారు. ధాన్యం లోడుతో ఉన్న లారీని మావోయిస్టు అడ్డగించి ధాన్యాన్ని కిందకు దించి ఖాళీ లారీని దగ్ధం చేశారు. ఎన్నికలను బహిష్కరించాలంటూ ఇప్పటికే మావోయిస్టు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ సంఘటన జరగడంతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతేకాకుండా సాయంత్రం ఏడు గంటల నుండి పూసుగుప్ప లోని సిఆర్పిఎఫ్ క్యాంపు పై మావోయిస్టులు కాల్పులు జరుపుతున్నారు.

# యాదవ కురుమల సమస్యల పరిష్కారం

- కొరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన... పొంగులేటిశీనన్నను గెలిపించండి...
- పొంగులేటి ప్రధాన అనుచరుడు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం /తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్) యాదవ కురుమలకు ఎన్నో వాగ్దానాలు,హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాయమాటలతో మోసం చేసిన బి ఆర్ఎస్ నాయకులకు మీ అమూల్యమైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని, యాదవ కురుమల సమస్యలను పరిష్కారం చేస్తానని మేనిఫెస్టోలో ప్రకటించిన పొంగులేటి శీనన్న ను అఖండ మెజారిటీతో గెలిపించాలని, పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన యాదవ సంఘం సమావేశంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా యాదవ సంఘం లో అవగాహన సదస్సుల పేరున యాదవులలో చిచ్చుపెట్టి చీల్చిన దూదిమెట్ల బాలరాజు ను ఉద్దేశించి నువ్వెంత నీ స్థాయి ఏమిటి? పొంగులేటి శీనన్నను విమర్శించే వాడివా? ఒళ్ళు దగ్గర పెట్టుకొని, నాలుకను అదుపులో పెట్టుకుని మాట్లాడటం మంచిదని సూచించారు. ప్రజాబలం ఉన్న మన యాదవ నాయకుల్ని అధికార పార్టీ వాళ్లు అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెడితే, రెండు సంవత్సరాల నుంచి డీడీలు గట్టి గొర్రెల కోసం ఎదురుచూసే వాళ్లు ఆందోళన ధర్నా కార్యక్రమాలు చేపడితే నీవు నిద్ర పోయావా? అని ప్రశ్నించారు.. గతంలో యాదవ కురుమన్న గుర్తించి గొర్రెల సంఘాలుగా గుర్తించింది కాంగ్రెస్ ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలాంటి పార్టీకి యాదవ కురుమలు జిల్లా వ్యాప్తంగా మద్దతునిచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యల్లావుల నగేష్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్, చెన్ను వెంకటరమణ, మారుతి వీరయ్య భారి సురేష్, బాలిని శ్రీశైలం, పల్లెబోయిన శ్రీనివాస్, లోడిగ వెంకటరమణ, దోతి యాకోబు బుర్ర ప్రవీణ్, చేబోలు మహేష్, పల్లెబోయిన వీరభద్రం యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ చెక్పోస్ట్ వద్ద తెలంగాణ మంత్రి కేటీఆర్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు




రాజన్న సిరిసిల్ల/గంభరావుపేట/ నవంబర్28(అక్షరంన్యూస్)

గంభీరావుపేట మండలం తెలంగాణ మంత్రి కేటీఆర్ పెద్దమ్మ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల నిబంధనలను అమలుపర్చడంలో భాగంగా పోలీసులు ఆయన వాహనాన్ని తనిఖీలు చేశారు.కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళుతుండగా మధ్యలో చెక్పోస్ట్ వద్ద పోలీసులు కేటీఆర్ వాహనాన్ని ఆపి తనిఖీలు చేశర్.వాహనంలో డబ్బు,మద్యం వంటివి ఏవైనా ఉన్నాయోమోనని పరిశీలించారు.ఎన్నికల సందర్భంగా.పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నామన్నారు అందులో భాగంగానే కేటీఆర్ వాహనాన్ని తనిఖీ చేశారు.వాహనాన్ని తనిఖీకి కేటీఆర్ పూర్తిగా సహకరించారని పోలీసులు తెలిపారు.

# కోరం కనకయ్య చేసిన అభివృద్ధిని చూసి గెలిపించండి..

- పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

పొంగులేటి శీనన్న అండతో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

పోటీ చేయుచున్న కోరం కనకయ్య గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు డబుల్ బెడ్ రూమ్ లు, రోడ్ల వెడల్పు కార్యక్రమం, ప్రతి వీధికి బోరు నీటి సౌకర్యం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన భూ కబ్జాలు దందాలు సెటిల్మెంట్లు , అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైలు లో పెట్టడం తప్ప ఒరగ పెట్టింది ఏమి లేదని, ఏనాడు కక్షపూరిత రాజకీయం చేయని కోరం కనకయ్య చేసిన అభివృద్ధిని చూసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మంత్రి అండతో అభివృద్ధి చేయించుకోవడం చేతగాక కక్షపూరిత రాజకీయ వాతావరణాన్ని సృష్టించి, ఒకే తెగలోని కులాన్ని రెచ్చగొట్టడం, గిరిజనేతర్లకు, బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ ఎదుగుదల లేకుండా చేయడం కోసం అసెంబ్లీలోనే మాట్లాడారని, ఇలాంటి వ్యక్తుల్ని గెలిపించుకుంటే ప్రశాంతంగా ఉన్న ఇల్లందు నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా కక్షపూరిత వాతావరణంతో, శాంతి భద్రతల సమస్య పెరిగే అవకాశం ఉందని, కావున ఇల్లందు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని, కోరం కనకయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంబాల ముసలయ్య ధనియాకుల రామారావు బండారు రాములు, బండారు నాగేశ్వరరావు, బుర్ర వీర స్వామి సంగం బిక్షపతి, గీసా రోషన్ దగ్గుల లింగయ్య, నూకల దేవేందర్ మంచా రమేష్, పవన్ గైగొళ్ల శ్రీను మంచ వినయ్, దాసరి కోటయ్య కోడి పాపయ్య,రాజాలు, బుర్ర లక్ష్మయ్య గడ్డం రవి ఆవుదొడ్డి కొమరయ్య, గొర్రెల సంఘాల అధ్యక్షులు సభ్యులు, అఖిలభారత యాదవ మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను యావత్ తెలంగాణా సమాజం కోరుకుంటోంది..

- బీఆర్ఎస్ సభలకు ఊరువాడా కదిలారు..
- బీఆర్ఎస్ వెంటే జనమంతా..
- ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం..
- జిల్లాలో అన్ని స్థానాలు మావే..
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరే..
- రైతు బంధు ను అడ్డుకున్న
- కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు..
- ఎన్నికల తర్వాత ఆ పార్టీ పత్తా ఉండదు ..
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అన్ని సీట్లను గెల్చుకోబో తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎంపీ నామ మంగళవారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. యావత్ తెలంగాణా సమాజం కేసీఆర్ నే సీఎం గా కోరుకుంటుందని అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరధం పట్టారని, ప్రచారంలో ఊరువాడా కదలి వచ్చి, అభ్యర్థులకు ఘన స్వాగతం పలికి, సాదరంగా ఆహ్వా నించారని చెప్పారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు , బూత్ లెవల్ కమిటీ సమావేశాలతో పాటు ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశాలు, ప్రెస్మీట్లు , రోడ్డు షోలు, ఇంటింటా ప్రచార కార్యక్రమాలు, 9 నియోజక వర్గాల్లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలతో పాటు 29 మండలాలు, నాలుగు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ లో అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడికెళ్లినా జనం పార్టీ అభ్యర్థులకు ఎదురేగి, పూలు చల్లి, హారతులు, గజ మాలలు, కోలాటాలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికి, ఎంతో ప్రేమతో ఆదరించారని తెలిపారు. వారి ప్రేమాభిమానాలను మర్చి పోలేనని చెప్పారు. ఇదంతా చూస్తే జిల్లాలో 10కి 10 స్థానాలు గెలవడం ఖాయమైందని చెప్పారు. అన్ని స్థానాలు మావేనని తెలిపారు. ముఖ్య%శీ%గా మహిళలు ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొని బీఆర్ఎస్ కే మద్దతు తెలపడం జరిగిందని చెప్పారు. ప్రతి ఇంటిలో ఏదో పధకం కింద లబ్ది పొందుతున్నారని, ఎవర్ని కదిలించినా అభివృద్ధి కే పట్టం గడతామని చెప్పటం జరుగుతుందని తెలిపారు.రైతు బంధు, ఉచిత కరెంట్, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ , మిషన్ భగీరథ వంటి పధకాలు గురించి ఎన్నికల సభల్లో చెప్పగానే ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుందని చెప్పారు.రైతు బంధు పొందుతున్న రైతన్నలు కేసీఆర్ పై అమితమైన ప్రేమ, అభిమానం చూపిస్తున్నారని, ఇప్పటి వరకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం చరిత్ర అన్నారు. 12వ విడత రైతు బంధు సాయం చేయాలని సీఎం ఈసీ అనుమతి తీసుకోగా కాంగ్రెస్ స్వార్థంతో అడ్డుకుందని, ప్రజలు గమనిస్తున్నారని , ప్రజలు, రైతులు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పక్షంగానే ఉన్నారు కనుక వచ్చేది బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని నామ స్పష్టం చేశారు. కాంగ్రెస్ బురిడీ మాటలను ప్రజలు తిప్పి కొడుతున్నారని, ఎన్నికలు తర్వాత ఆ పార్టీ పత్తా ఉండదని నామ జోస్యం చెప్పారు.ప్రజల చేతిలో ఆ పార్టీకి ఘోరాపరాజయం తప్పదని నామ వెల్లడించారు.

# వైరా బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి...

**ప్రజాస్వామ్య కాపాడండి....వైరా బియస్పి అభ్యర్థి బానోత్ రాంబాబు**



ఖమ్మం/ వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ వైరా బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 30 తారీఖున గురువారం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ప్రధాన పార్టీలు పోటీగా బరిలో ఉండబోతుంది.

వైరా నియోజకవర్గంలో అభివృద్ధి కోసం,ప్రజలు సంక్షేమం కోసం డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజనులుకీ భరోసాగా దోపిడి పార్టీలు అయినా కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుంచి విముక్తి కల్పించడానికి, వైరా నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి గా విద్యావంతుడు బానోత్ రాంబాబు నాయక్

నేను వైరా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రతి సమస్యలు తెలుసుకున్నారు. మా పార్టీ ఎన్నికల గుర్తు ఏనుగు గుర్తుపై ఓటు గెలిపించాలని వైరా నియోజకవర్గ ప్రజలను కోరారు. గెలిచిన వెంటనే ప్రతి సమస్యలు పరిష్కారం మార్గం చూపుతూ మీలో సేవకుడిగా మీ ఉంటాను అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి ఉదయ్ స్వేరో, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు మాడుగుల శరత్, ప్రధాన కార్యదర్శి సురేష్, టౌన్ ప్రెసిడెంట్ కంకణాల శ్రీనాథ్, టౌన్ ఇంచార్జి నల్లగట్ల ప్రవిణ్,స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు నాగశ్రీను, గోపి ,అన్వర్, నాగులు మీరా, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తిచేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)



ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తిచేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ కమీషనర్, వ్యయ పరిశీలకులతో కలిసి నోడల్ అధికారులు, ఎసిపిలు, సీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు 72 గంటల ప్రోటోకాల్ ను అమలు చేయాలన్నారు. ఇంటింటి ప్రచారానికి మాత్రమే అనుమతి ఉంటుందని, అదికూడా 5 గురికంటే ఎక్కువ మంది గుమికూడకుండా చేపట్టాలని అన్నారు. డబ్బు, మద్యం, ఉచితాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, నిఘా బృందాలు అప్రమత్తతతో విధులు చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను బట్టి టేబుళ్లు ఏర్పాటు చేయాలన్నారు. సహాయక కేంద్రం ప్రవేశం వద్ద ఏర్పాటుచేయాలన్నారు. ఏఎస్డి, మార్కెడ్ కాపీ ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రెయిన్ ప్రూఫ్ టెంట్ లు ఏర్పాటుచేయాలన్నారు. సరైన వెలుతురు ఉండాలన్నారు. త్రాగునీరు, భోజనం ఏర్పాట్లు చేయాలని, మొబైల్ టాయిలెట్స్ సౌకర్యం చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పాసులు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల సిబ్బందికి భోజనం, టిఫిన్, స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యా%శీ%గులు పోలింగ్ కేంద్రానికి రవాణాకు వాహనాలు సిద్ధం చేయాలన్నారు. సమీక్షలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, మంగళ వారం సాయంత్రం 5.00 గంటల నుండి మద్యం షాపులు, బార్లు మూసివేయాలన్నారు. నిఘా బృందాలు అక్రమ మద్యం అమ్మకాలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రభుత్వ, పోలీస్, ప్రయివేటు, అంబులెన్స్ అన్ని రకాల వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్ఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నోట్లు ఎవరు ఇచ్చినా తీసుకోండి... ఓట్లు సిపిఐ(ఎం)కు వేయండి ...

- అమ్ముడుపోయే అవకాశవాదులను ఓడించాలి..
- ఎర్ర జెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రంను గెలిపించాలి..
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

నోట్లు ఎవరు ఇచ్చినా తీసుకుని ఓట్లు సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు వేయాలని, అమ్ముడుపోయే అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు పిలుపు ఇచ్చారు. సోమవారం రాత్రి లీలా సుందరయ్య నగర్, సోమవారం, గండగలపాడు, కొష్టాల గ్రామాలలో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భూక్యా వీరభద్రంకు పూలమాలలు వేసి, వీర తిలకం దిద్ది, హారతి ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పలు సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే పేద ప్రజలు, రైతులు, బుడుగు బలహీన వర్గాల పక్షాన మాట్లాడతారని, ప్రభుత్వం చేసే అవినీతి, అక్రమాలను బయటపెడతారని, ప్రభుత్వంతో పోరాడి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. నోట్లు ఇచ్చి ఓట్లు కొనుక్కొని కోట్లకు అమ్ముడు పోయే వారిని ఓడించాలని, సిపిఐ(ఎం) ఓటు వేస్తే ఓటు విలువ, గౌరవం పెరుగుతుందని, అవినీతి సొమ్ముతో గెలిచి, ఎమ్మెల్యే పదవిని అమ్ముకునే వారికి ఓట్లు వేయొద్దని, పోరాట యోధుడు, ఎర్రజెండా ముద్దు బిడ్డ భూక్యా వీరభద్రంను ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బోడేపూడి ఎమ్మెల్యేగా చెసినప్పుడు పేదలకు ఇళ్లు కట్టించాడని, తర్వాత కాలంలో వైరా మండలంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, నాటి నుంచి నేటి వరకు పేద ప్రజలకు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని గుర్తు చేశారు. భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉన్నదని, పోడు పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని తెలిపారు. వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ప్రజలు ఆలోచించాలి స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని, ప్రజలకోసం ప్రభుత్వంతో పోరాడుతానని, అబివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి వీరభద్రరావు, ఇమ్మడి సుదీర్,

మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటయ్య, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జున్,

హరి వెంకటయ్య, బెజవాడ వీరభద్రం, గొల్లపూడి ప్రకాశరావు, సామినేని గోవిందరావు, నారికొండ అమరేందర్, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, బందెల అమృతమ్మ, మల్లెంపాటి ప్రసాదరావు, కిన్నెర మోతి, బొడ్డు నారాయణ, చిత్తారు మురళి, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, పాపగంటి రాంబాబు, గుమ్మా వెంకట సాయి లక్ష్మి, చిత్తారు అనూష, దుద్దుకూరు కృష్ణవేణి, పల్లెబోయిన కనకదుర్గ, వడ్లమూడి మధు, రుద్రాక్షల నర్సింహచారి, దెవబత్తిని లక్ష్మీతులసి,

సుంకర సుజిత్, సుంకర బాబురావు, రాయల విజయ, రాయల పురుషోత్తం, రాయల అలేఖ్య, ఓర్సు వెంకట్, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, దెవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఎందే..

- నిజాయితీపరుడు యర్రా.శ్రీకాంత్‌కి ప్రజలు స్వేచ్ఛ%శీ%దంగా ఓటేయండి..
- సీపీఎం రాష్ట్ర నేత పోతినేని,నున్న పిలుపు..
- నాకు వేసే ప్రతి ఓటు ఒక పోరాట ఆయుధమే.
- సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్.
- నగరంలో సీపీఎం గెలుపును కాంక్షిస్తూ భారీ మోటర్ సైకిల్ ర్యాలీ..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఎందే అన్ని,నిజాయితీగల సీపీఎంకి యర్రా శ్రీకాంత్ కి ప్రజలు స్వేచ్ఛ%శీ%దంగా ఓటేయండనీ సీపీఎం రాష్ట్ర నేత పోతినేని. సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.నాకు వేసే ప్రతి ఓటు ఒక పోరాట ఆయుధమే అవుతుందని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయనీ కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో సీపీఎం అధ్వర్యంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ తొలుత యన్.యస్.పి క్యాంప్ సుందరయ్య భవన్ నుండి పాత బస్టాండ్ నుండి జడ్.పి సెంటర్ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా గట్టయ సెంటర్ తిరిగి సుందరయ్య భవన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతినేని,నున్న ముఖ్య అతిదిలుగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు.ఖమ్మంలో నీతి నిజాయితీగా పరిపాలించిన ఘనత సీపీఎందే అన్ని,నిజాయితీగల సీపీఎంకి యర్రా శ్రీకాంత్ కి ప్రజలు స్వేచ్ఛ%శీ%దంగా ఓటేయండనీ, మిగతా వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల,ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి,యర్రా.శ్రీకాంత్ కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతు నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, మాజి మున్సిపల్ ఛైర్ పర్సన్ అఫ్రోజ్ సమీన,సీపీఎం కార్పొరేటర్లు యర్రా.గోపి, వేల్లంపల్లి.వెంకట్రావు,సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు, తుమ్మ.విష్ణు, నందిపాటి. మనోహర్,యమ్.ఏ జబ్బార్, డి.తిరుపతిరావు, యస్.నవీన్ రెడ్డి, బండారు.రమేష్, పి.రమ్య, యస్.కే మీరా, చింతల.రమేష్,తుడుం.ప్రవీణ్, బొడపట్ల. సుదర్శన్, జిల్లా. ఉపేందర్, వాజినేపల్లి.శ్రీనివాసరావు,బండారు.యాకయ్య శీలం. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ,సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో మాలల మేధావి వర్గం ,యువత ,మహిళలతో ఆత్మీయ సమ్మేళనం..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో స్థానిక ఎస్పీ ఆఫీసు రోడ్ పల్లా కిరణ్ నివాసం నందు మాలల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని యూనిటీ ఆఫ్ మాల సహకారంతో పల్లా కిరణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరో సర్జన్, హెచ్.ఓ .డి %డ% డాక్టర్ కే. జగదీష్ , గులగుట్ట ఎల్లయ్య ూ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ) రిటైర్డ్ టీచర్ సిహెచ్ .కనకయ్య , యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ , రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ మేడికొండ చౌరి , జె .శ్రీనివాస్ ,మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి ,ఉపాధ్యక్షురాలు గుదిగొండ ఉప్పలమ్మ , అన్నపూర్ణ , టీచర్ పూర్ణ , దొంతమల రవీందర్ , వివిధ శాఖల నుంచి మేధావి వర్గం , యువత , మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని పల్లా కిరణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ, మాలల ఐక్యత , అభివృద్ధి , ఆత్మ గౌరవాన్ని నిలిపేందుకు చేసే ప్రతి పనిలో సపోర్టుగా ఉంటామని చెప్పడం జరిగింది. మాలల అభివృద్ధి కాంక్షించే రాజకీయ పార్టీలనే మాలలు ఆదరిస్తారని వక్తలు చెప్పారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో పువ్వాడ అజయ్ కుమార్ కి మాలలు పూర్తి మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రార్థించారు. అజయ్ అన్న గెలిస్తే ఖమ్మం ఇంకా పదిరెట్లు అభివృద్ధి చెందుతుందని . గత పది సంవత్సరాలుగా అజయ్ అన్న ఎస్సీ సామాజ వర్గానికి మరీ ముఖ్యంగా మాలలకి అన్ని విధాలుగా సహకరిస్తూ పూర్తిగా అండగా ఉన్నారని తెలిపారు. అదేవిధంగా అజయ్ అన్న గెలిస్తే మీ మాలబిడ్డగా నేను ఇంకా ఉన్నత స్థానంలో ఉండడానికి ఆస్కారం ఉందని తద్వారా పౌర సమాజానికి మరీ ముఖ్యంగా మాలల అభివృద్ధికి , ఐక్యత , ఆత్మగౌరవం నిలిపేందుకు పూర్తిస్థాయిలో కృషి చేసేందుకు అవకాశం ఉంటదని తెలిపారు. పల్లా జాన్ రాములు బిడ్డగా నన్ను చూసి అజయ్ అన్నకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఇమ్రాన్ ప్రతాపీ రాకతో కాంగ్రెస్ కు కొండంత బలం



మద్నూర్ / నవంబర్ 28(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గంలోని కేంద్రంలో ఏర్పార్చిన మైనారిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇమ్రాన్ ప్రతాపీ పాల్గొన్నారు. అయన సమావేశానికి ముస్లింలు వేల సంఖ్యలో వచ్చి అయన సంబషణ ను వినడం జరిగింది. సమావేశం లో ఇమ్రాన్ ప్రతి ముస్లిం వర్గస్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు కు భారీ మెజారిటీతో ఆశీర్వదించి గెల్పించాలని కోరారు. తోట లక్ష్మి కాంత రావు ఉన్నత చదువులు చదివిన వ్యక్తి అయన గెలుపుతో జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి చెండటం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నపుడు ముస్లిం లకు 4% రిజర్వేషన్లు ఇచ్చి విద్య, ఉద్యోగాలలు సాధించి ఉజ్వల భవిష్యత్తు సాధించడం జరిగిందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ముస్లింలకు 12 % రిజర్వేషన్లు ఇస్తా అని ఇప్పటి వరకు మోసం చేయడం జరిగిందని తెలిపారు. నవంబర్ 30న నియోజకవర్గం ఓటర్లు హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి కాంత రావుకు విజయాన్ని అందించాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు, ఇమ్రాన్ ప్రతాపీ, పాషా సెట్, జావీద్ పటేల్, యునుస్ పటేల్, నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ర్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి భారీ చేరికలు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 28(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని పోనుగొండ్ల గ్రామ పంచాయతీలో సొలం పాపారావు గ్రామ కమిటీ అధ్యక్షుడు. గుమ్మడి సమతా. సొలం వెంకన్న.ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం ఏర్పాటు చే య్ ూ డ్ వ్ై న ది ఈ కార్యక్రమానికి గంగారం మండలం అధ్యక్షులు ఇర్ప సూరయ్య, సీనియరు నాయకులు ఈసం సమ్మయ్య సర్పంచ్ బాలకృష్ణ.వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకన్న, ఉప సర్పంచ్ మాదారపు సతీష్ ఈ చేరికల కార్యక్రమానికి హాజరైనారు మండలం పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య, కాంగ్రెస్ న%శీ%డి కార్యకర్తలకు నాయకులకు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది పోనుగొండ్ల నుండి 30 కుటుంబాలకు ఇర్ప సూరయ్య ఈసం సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఇర్ప సూరయ్య, ఈసం సమ్మయ్య గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను చూసి ఆకర్షితులై కేసీఆర్ యొక్క పథకాలకు ఈరోజు కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని అవసరం వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా నేనుంటానని మన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతోటి గెలిపించుకోవాలని కెసిఆర్ గారికి మనం ఎమ్మెల్యే అభ్యర్థిని బహుమతిగా పంపించాలని వారు మాట్లాడడం జరిగింది. పునుగోళ్ల గ్రామం పంచాయతీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిన్నారు ఈ కార్యక్రమంలో దుర్గం నారాయణ ఈక తరుణ్ ఈసం నిఖిల్ సోషల్ మీడియా జనగాం రవి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ పినపాక సర్పంచ్ రాజీనామా..

**కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్...**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక సర్పంచ్ తేల్లపుట్ట స్వరాజ్యం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## కొండపూర్ లో మహాత్మ జ్యోతిరావుపూలే 133 వ వర్ధంతి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-28 (అక్షరం న్యూస్)

భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొండపూర్ ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు చిగురు వెంకన్న అన్నారు.సామాజిక తత్వవేత్త, కులవ్యవస్థ నిర్మూలనకు పాటు పడిన మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని ముస్తాబాద్ మండలం కొండపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు పూలే దంపతులు విగ్రహాలుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిబాఫూలే అశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు.కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు తాను అండగా నిలిచాడని,. అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారన్నారు.స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడు అన్నారు.సత్య శోధక్ సమాజ్ సంస్థ ను ఏర్పటు చేశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆశీర్వాదం నాపై ఉండాలి..

**ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్**



వరంగల్, నెక్కొండ, నవంబర్ 28, అక్షరం న్యూస్:

నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్. నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ప్రతి గ్రామానికి తిరుగుతూ అహర్నిశలు కష్టపడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్క గ్రామానికి ప్రచారానికి వెళ్తూ ప్రజల వెన్నంటే ఉంటున్నాడు నియోజకవర్గంలోని మంగళవారం రోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియడంతో నెక్కొండ, అప్పల్రావుపేట, వెంకటపురం, తోపనపల్లీ, అల%శీ%కానిపేట, గ్రామాలలో గడప గడపకు ప్రచారం చేశారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. అన్న అక్క చెల్లె తమ్ముళ్లు మీ ఆశీర్వాదం నాపై ఉంటే గెలిచి వస్తానంటూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. అలాగే మీ అమూల్యమైన ఓటు రబ్బర్ స్టాంపు గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. నియోజకవర్గంలో గెలిచాక తను చేయబోతున్న అభివృద్ధి పథకాలను గురించి ప్రజలకి వివరించారు. నర్సంపేట నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నన్ను రబ్బర్ స్టాంప్ గుర్తుకు ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల సపోర్ట్ నాకు ఉంటే నా గెలుపు సాధ్యమని అన్నారు. నా కష్టాన్ని గుర్తించి ప్రజలు నాకు ఓటేసి గెలిపించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇచ్చారు. అన్నలు అక్కలు అమ్మలు చెల్లెలు మీ ఆశీర్వాదం నాపై ఉంటే అహర్నిశలు కష్టపడి ప్రతి ఒక్క ఇంటికి చుట్టం లాగా వచ్చి అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాట ఇచ్చారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఎన్నికల ప్రచారంలో దాసరి ఉష**



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సందర్భంగా మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పైన పోరాడుతూ ప్రజల ముందు ఉన్న పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు ప్రజలను, ఓటర్లను మద్యం బాటిల్లతో ప్రజలను మభ్యపెట్టి ఓటర్లను దోచుకునే అగ్రవర్ణాలకు మీ యొక్క ఓటు తో తగిన గుణపాఠం చెప్పాలన్నారు, అవినీతి పాలన అంతం కావాలంటే కేవలం మీ యొక్క ఓటుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాననీ భరోసా ఇచ్చారు అలాగే నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

**చొప్పదండి యువత పిలుపు**

**ఓటు హక్కు గురించి అవగాహన**



చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో యువకులు అందరూ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,ప్రశాంతంగా,నిస్వార్థంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ గైడ్ లైన్స్,పుస్తకాలను పంపిణీ చేశారు.అదేవిధంగా ప్రతి ఒక్క ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణం లోని యువకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 28

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చివరి రోజు అయిన మంగళవారం భారీ ఎత్తున కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి ఊరేగింపు కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మధు యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి దాత దాసరి మనోహర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందని తప్పకుండా చేసిన సంక్షేమ పథకాలు కారు గుర్తులు గెలిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున యువత గ్రామస్తులు పాల్గొని ఊరేగింపు నిర్వహించారు

# ఆరు గ్యారంటీలకు మాది హామీ..

- ఆపద్ధర్మ ప్రభుత్వం అరాచకాలు,దోపిడీలు,దౌర్జన్యం చేస్తుంది...
- తెలంగాణా రాష్ట్రంలో ఒక ప్రభంజనం రాబోతోంది..
- ఆరు గ్యారంటీలకు మాది హామీ..
- పదికి పది సీట్లు మా ఖాతాలోకే..
- తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం
- ఖమ్మం జిల్లా రాజకీయాలు విలక్షణమైనవి
- ఈ ఎన్నిక తెలంగాణా రాష్ట్రంలో మార్పుకోసం
- కాక దేశరాజకీయాల్లో కూడా మార్పులు వస్తాయి..
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్? రాష్ట్ర నాయకులు పొంగులేటి, తుమ్మల, సీపీఐ జాతీయనాయకుడు నారయణ



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్?: తెలంగాణ రాష్ట్రంలో అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు ఆపద్ధర్మ ప్రభుత్వం అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యం చేస్తుందని కేవలం కాంగ్రెస్? అభ్యర్థుల ఇండ్లపైన మాత్రమై ఐటీ పేరుతో దాడులు చేస్తుందని దీనిని ప్రజలు సహించరని ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పాల్సిన సమయం అసన్నమైందని పాలేరు బీఆర్?ఎస్? అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం రూరల్? మండలం సాయిగణేష్? క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభంజన రాబోతుందని అది కాంగ్రెస్?కు అనూకలంగా ఉంటుందన్నారు. రాబోవు ఫలితాలు ఒకవైపే ఉంటాయని ఇందులో ఎటువంటి సందేహంలేదన్నారు. అన్ని వర్గాల వారు కాంగ్రెస్ ను గెలిపించడానికి ముందుకు వచ్చారని ఇది మంచి పరిణామం అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కలలు ప్రజలు నెరవేర్చందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతి, అక్రమాలకు నిలయంగా తెలంగాణ ప్రభుత్వం మారిందన్నారు. ప్రాజెక్టు లలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించినట్లు తెలిపారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న చరిత్ర కల్వకుంట్ల కుటుంబానికి ఉందన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే దోచుకున్న సొమ్మును వెలికితీసి సంక్షేమం కోసం ఖర్చు చేస్తామన్నారు. కాంగ్రెస్? మ్యానిఫెస్టో ప్రకటన ప్రకారం ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేసే బాధ్యత మాది అన్నారు. భారతదేశంలో అత్యంత దనవంతమైన ముఖ్యమంత్రి మరోక లేరన్నారు. జిల్లాలో పదికి పది సీట్లు 9 కాంగ్రెస్?, ఒక్కటి సీపీఐ గెలవబోతుందన్నారు. లిక్కర్ కేసులో కవితను తప్పించేందుకు కేసీఆర్ అంతర్గతంగా బీజేపీతో దోస్తి కట్టినట్లు తెలిపారు. కుటుంబ పాలనను వ్యతిరేకించడం కోసమే మేము కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామన్నారు.అక్టోబర్ 26 నకేంద్ర ఎన్నికల కమిషన్ దగ్గరకు వెళ్లి రైతుబంధు కార్యక్రమన్ని నోటిఫికేషన్ రాకముందే ఇవ్వాలని రిప్రజెంటేశన్ ఇచ్చామని హరిష్?రావు నొటి దురుసు వలనే రైతుబందును ఈసీ నిలిపివేసిందన్నారు.పచ్చి అబద్దాలు చెప్పే బీఆర్?ఎస్? నాయకులు కాంగ్రెస్ రైతు బంధు ఇచ్చే దాంట్లో వ్యతిరేకం అని అభూత కల్పనలు సృష్టించారని తెలిపారు. : సొల్లు కోసం ప్రజలను మభ్య పెట్టడం కోసం కరెక్ట్? కాదన్నారు. మీ దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫస్ట్ క్యాబినెట్ లో రైతు భరోసా 7,500 డిసెంబర్ చివరి కల్లా కాంగ్రెస్ పార్టీ జమచేస్తుందన్నారు.రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్ కరెంట్ గురించి మాట్లాడిన మాటలు వక్రీకరించారు.ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ మీద మొదటి సంతకం చేశారని స్పష్టం చేశారు. 24గంటలు ఉచిత కరెంట్? ఇచ్చుడు ఇచ్చుడే అన్నారు. ఉచిత విద్యుత్? అనేది కాంగ్రెస్? పెటెంట్? హక్కులాంటిదన్నారు.కర్ణాటక లో కాంగ్రెస్ నాలుగు గ్యారెంటీ లు అమలు చేస్తుందన్నారు.తెలంగాణ ప్రజల సొమ్ము ఒక లక్ష ముప్పై వేల కోట్లు ముక్కుపిండి డబ్బులు వసూలు చేసి ఆరు గ్యారెంటీ లు చేస్తాం అన్నారు.మాయమాటలు, మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరు, మీ రాజకీయ జీవితం సమాధి కాబోతోందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది గెలవబోతున్నాం అని స్పష్టం చేశారు. ముప్పై అరుగంటల టైం ఉంది ఏం జిమ్మిక్కులు చేసుకుంటారో చేసుకోండి...ఖమ్మం జిల్లా ప్రజలకు ఒక క్లారిటీ ఉందన్నారు.పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలో అనేక శక్తి యుక్తులను వాడారు. మాకు మద్దతు ఇచ్చే వారిని అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారు.ఎన్ని ఇబ్బందులు పెట్టినా పాలేరు ప్రజలు ప్రజల మనిషిని ఎన్నుకోబోతున్నారని తెలిపారు. కొంతమంది పోలీసు అధికారులు తమ పరిధిదాటి పనిచేస్తున్నారని వారికి కూడ సమయం వచ్చినప్పుడు సరైనరితీలో బుద్ధిచెబుతామన్నారు. కొన్ని శక్తులు కూనంనేని ని ఓడించాలని పగటి కలలు కంటున్నారని 25వేల మోజార్టీతో కూనంనేని గెలవబోతున్నట్లు తెలిపారు. బీఆర్?ఎస్ పార్టీ అరాచకాలు, దోపిడీ పలితమే డిసెంబర్ మూడున రాబోతున్న ఫలితాలు అన్నారు. తొమ్మిదిన్నరు సంవత్సరాలు మీరు కష్టాలు అనుభవించారు.మరో మూడు రోజుల్లో మీ కష్టాలు తీరుతాయి...ప్రజల ఆశీర్వదం మాకు అందిస్తున్నరు,మాకు ఊహించని రీతిలో గెలుపు బాటలు వేశారు అందుకు ఈ జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. మా మీద నమ్మకం ఉంచి మంచి మోజార్టీతో గెలిపిస్తునందుకు మీ నమ్మకాన్ని సైతం నిలబేడతమన్నారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.అసెంబ్లీలో మీ గౌరవాన్ని నిలుపుతాం ,దేశంలో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ మాకు మద్దతు తెలిపింది వారికి కూడ కృతజ్ఞలు తెలుపుతున్నట్లు తెలిపారు. పాలేరు, ఖమ్మంలో కేసీఆర్? వందల కోట్లు అక్రమ డబ్బుతో ఓటర్లను కొనుగోలు చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని విమర్శించారు.

## మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కామెంట్స్‌బీ-

దేశంలో బీజేపీ లాంటి ప్రమాదకర పార్టీ ఉందని దానిని అంతమోందించేందుకు కాంగ్రెస్తో దోస్తికట్టినట్లు సీపీఐ జాతీయ నాయకుడు నారయణ అన్నారు. ఖమ్మంలో పొంగులేటి నామినేషన్ ను కూడా అడ్డుకోవాలని చూసారని, గెలుపును ఎవరు అపలేరన్నారు. వివేక్ పై వేల కోట్ల రూపాయలు మార్చడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టినట్ల తెలిపారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యడు ఎమ్ ఎఫ్ గోపీనాద్ పై మరణాయుదాల కేసు పెట్టారని ఇది దారుణమైన విషయం అన్నారు. కక్ష సాధింపు చర్యలకు కేసీఆర్ పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఏం కేసీఆర్ తిన్న సొమ్ము కక్కించకుండా ఏం చేస్తుందన్నారు. బీఆర్?ఎస్?, బీజేపీలు రెండు ఒక్కటేనన్నారు.మతోన్మాద పార్టీకి మద్దతు తెలిపే పార్టీలు పోవడం వలనే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు.రాహుల్ గాంధీ తాతలు దేశానికి ఎంతో సేవ చేశారన్నారు.రాహుల్ గాంధీకి నిలువ నీడ లేకుండా చేసిన దుర్మార్గుడు మోడీ అని దుయ్యబట్టారు.కేసీఆర్ సంపద ప్రజలకు కాదు,కల్వకుంట్ల కుటుంబానికే అన్నారు. అన్ని వర్గాల ప్రజల కేసీఆర్ పై వ్యతిరేకంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ గెలుపు తథ్యం అన్నారు. ఖమ్మంలో తులసి వనంలో గంజాయి మొక్క అని పువ్వాడ అజయ్?ను ఉద్దేశించి విమర్శించారు. దుర్మర్గాపు పాలన నుంచి ఖమ్మం ప్రజలు విముక్తి పొందనున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వర్రావు, యూత్? కాంగ్రెస్? నాయకులు రాంరెడ్డి చరణ్?రెడ్డి, సీపీఐ జిల్ల కార్యదర్శి పోటు ప్రసాద్?, మహ్మద్? మౌలానా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, సీపీఐ, వైఎస్?ఆర్టీపీ ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

# హుస్నాబాద్ గడ్డ పై ఎగిరేది కాషాయ జెండానే

- ఓటును అమ్ముకోవద్దు
- ఒకడేమో రూ.2 వేలు... ఇంకొకడేమో రూ.500
- బిసి బిడ్డగా ఒక్క సారి అవకాశమివ్వండి
- సిద్దిపేటలో మెడికల్ కాలేజ్.... సింగాపురంలో ఇంజనీరింగ్ కాలేజ్
- మధ్యలో హుస్నాబాద్ కు ఏమైంది..?
- బొమ్మ వెంకన్న కృషితోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు నాంది
- గెలిచిన 30 రోజుల్లో బెల్ట్ షాపులను తొలగిస్తా
- బస్సుడిపో, కోర్టును తీసుకొచ్చింది మా నాన్నే
- హుస్నాబాద్ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 28(అక్షరం న్యూస్)అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డ పై ఎగిరేది కాషాయ జెండానే అని హుస్నాబాద్ బిజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ధీమా వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బిజేపి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో హుస్నాబాద్ పట్టణమంతా కాషాయమయమైంది. ఈ సందర్భంగా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ నాడు ఈ ప్రాంతం అల్లకల్లోలంగా ఉన్నప్పుడు నక్సలైట్లతో ఇబ్బంది పడుతూ, ప్రజలు నరకం అనుభవిస్తుంటే అప్పుడు పేద, బలహీన వర్గాల పక్షాన నిలిచి వందలాది కుటుంబాలను కాపాడిన ఘనత మా తండ్రి బొమ్మ వెంకన్నదే అని ఆయన కొనియాడారు. ఈ ప్రాంతం పై ఎలాంటి ప్రేమ లేని స్థానికేతరులు గ్రామాల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పారన్నారు. వీళ్ళ ఓట్లను దండుకోవడానికి మాత్రమే వచ్చారని వారి మాయమాటలు నమ్మితే మరోసారి మోసపోవడం ఖాయమని తస్మాత్ జా గ్రత్త అన్నారు. స్వర్గీయ మా తండ్రి బొమ్మ వెంకన్న చొరవతోనే హుస్నాబాద్ కు బస్ డిపో, కోర్టు బిల్డింగ్, అక్కనపేట రోడ్డు వచ్చిందన్నారు. సిగ్గులేని నాయకులు ఇతర ప్రాంతాల నుండి వచ్చి నా తండ్రి పేరు చెప్పి ఓట్లు దండుకోవడానికి సిగ్గు ఉండాలన్నారు. బ్రతికి ఉన్నప్పుడు ఇవ్వని గౌరవం చచ్చిపోయిన తర్వాత ఓట్ల కోసం వాడుకోవడమంటే మీది ఎంత దరిద్ర్యపు బతుకురా అంటూ మండిపడ్డారు. తండ్రి చూపిన బాటలోనే నేను నడుస్తానాని నాకు ఎలాంటి సాండ్, ల్యాండ్, భూమాఫియా, లిక్కర్ వ్యాపారాలు లేవన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఒకడేమో ఓటరుకు రూ.2 వేలు, ఇంకొకడెమో రూ.500 లు ఇస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. ఇక్కడి ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన చైతన్యవంతులని వారు ఓటుతోనే మీకు సమాధానం చెబుతారన్నారు. 18 రోజుల్లో 168 గ్రామాలను తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నాను అని ఈ పదేండ్లలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. నియోజకవర్గంలో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలలను తెరిపిస్తానాని ఒక్కడు చెప్పకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మోడీ సర్కార్ కృషితో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చొరవతో మూడు దిక్కుల జాతీయ రహదారులు వచ్చాయని ఆయన తెలిపారు. పాదయాత్రగా డా.వై.ఎస్.ఆర్ కు ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం అని ఇక్కడి ప్రజలకు వరద కాలువ కావాలని ప్రాజెక్టులు కావాలని అడిగింది మా తండ్రి బొమ్మ వెంకన్న కాదా అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు నాంది పడిందే బొమ్మ వెంకన్నతోనే అని ఆయన గుర్తు చేసారు. ప్రభ త్వం ఇప్పటికి కూడా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందన్నారు. భూనిర్వాసితులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా అర్ధరాత్రి పోలీసులతో లాఠీచార్జ్ చేపించిన ఘనత ఇక్కడి శాసనసభ్యుడుది కాదా అన్నారు. అర్ధరాత్రి లాఠీచార్జ్ జరిగితే ఢిల్లీలో ఉన్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హుటాహుటిన గుడాటిపల్లి చేరుకొని భూనిర్వాసితులకు అండగా నిలుచున్నది వాస్తవం కాదా అన్నారు. నేను ఈ ప్రాంత బిడ్డగా బిజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానాని ఒక్కసారి బిజేపికి అవకాశమివ్వాలని ఆయన కోరారు. స్థానికేతురుల చేతిలో పెడతారా..? స్థానికుడి చేతులో పెడతారా ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. అధికారం ఉన్న, లేకున్నా నాజీవితం ఈ ప్రాంత ప్రజల సేవ కోసమే అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతుందని, గంజాయి గుప్పుమంటుందన్నారు. దీంతో యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన 30 రోజుల్లోనే బెల్ట్ షాపులు, గంజాయి పై ఉక్కుపాదం మోపి అంతం చేస్తామన్నారు. 168 గ్రామాల్లో ప్రచారాం నిర్వహించిన సమయంలో నాకు సహాకరించిన బిజేపీ నాయక లకు కృతజ్ఞతలు తెలియజేసారు. నా సీరియల్ నెం.3 గుర్తు కమలం పువ్వు పై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్రావు, రాష్ట్ర నాయకురాలు మూగ జయశ్రీ, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, మండల అ ధ్యక్షుడు విద్యాసాగర్, ఆయా మండలాల అధ్యక్షులు పృథ్వీరాజు, ఖమ్మం వెంకటేశం, చిరంజీవి, గొల్లపల్లి వీరాచారి, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు జె.పి.లత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల బిజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# బీజేపీ కి మద్దతు ఇవ్వమన్నందుకు ఎమ్మార్పీఎస్‌కి రాజీనామా చేసిన లింగంపల్లి శ్రీనివాస్

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బిజెపికి సపోర్టు చేస్తున్నందుకు నిరసనగా
- రాజీనామా చేసిన ఎమ్మార్పీఎస్ చొప్పదండి మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్

చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో చొప్పదండి మండలం ఎంఆర్పిఎస్ మండల ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భముగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం లో ఉన్న బిజెపి ఎన్నికలు రాగానే వర్గీకరణ చేస్తామని చెప్పి, ఎమ్మార్పీఎస్ సభ్యులందరూ బిజెపికి మద్దతు ఇవ్వాలని అదేశిస్తూన్నరని,ఇది కేవలం వర్గీకరణ బిల్లు,కోసం కాకుండా బీజేపీ గెలుపు కోసం మమ్మల్ని తిప్పుతున్నారని,దీనిని నమ్మే పరిస్థితిలో లేము కాబట్టి మా మాదిగ జాతి బిడ్డ అయినటువంటి చొప్పదండి స్థానిక ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రవిశంకర్ గెలుపు కోసం బిఆర్ఎస్ లో జాయిన్ కావడం జరిగిందని తెలిపారు.ఇన్ని రోజుల పాటు నాకు ఎమ్మార్పీఎస్ లో సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఎక్కడున్నా నా జాతి ప్రయోజనాల కోసం ముందుంటానని తెలియజేస్తున్నానని అన్నారు.ఇందిరానగర్ నుండి కొంకటి సందీప్, కొత్తూరు సాగర్,ప్రశాంత్,రమేష్,వంశి,విజయ్, సతీష్,సంతోష్,గణేష్,శివ దయాకర్ సాయి, శివ కళ్యాణ్,గాంధీనగర్ నుండి వివేక్ సాగర్ సాయి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం ప్రజలారా ఆలోచించండి...

- అవినీతి అరాచక బిఆర్ఎస్ కాంగ్రెస్ కావాలా.
- అభివృద్ధి సంక్షేమం నీ అందించే సిపిఐఎం కావాలా.
- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 28 /అక్షరం న్యూస్ : ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గ భవిష్యత్తుని మన తలరాతలను నిర్ణయించే ఓటు హక్కు వినియోగించుకునే ముందు భద్రాచలం నియోజకవర్గం ప్రజలారా ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండిఅని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం నాడు బండారు చందర్రావు భవనం జరిగిన బూత్ స్థాయి నాయకుల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భద్రాచల నియోజకవర్గంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి ఏ ఒక్కరు గెలిచిన ఆ పార్టీ గుంపులో ఒకరిగా మిగులుతారు తప్ప స్వతంత్రంగా వ్యవహరించే స్థాయి అవకాశం ఏమాత్రం ఉండదు. అదే సిపిఐఎం అభ్యర్థి గెలిస్తే అసెంబ్లీలో భద్రాచలం వాని వినిపించే ఈ ప్రాంత నేతగా నిలుస్తారు. ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్య ప్రతిపక్షంలో ఉన్నా కనుక నిధులు సాధించలేను అని వ్యాఖ్యానించడం అతని చేతకానితనానికి ఒక నిదర్శనం తప్ప అది వాస్తవం కాదు. ఎందుకంటే గతంలో ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇక్కడ గెలిచేటువంటి సిపిఐఎం ఎమ్మెల్యేలు అసెంబ్లీలో పోరాడి నిధులు సాధించిన విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు ఒక్కసారి గుర్తుచేసుకోవాలిఅని కోరుతున్నా. అదేవిధంగా మరో అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ తెల్లం వెంకట్రావు రాజకీయ జీవితంలో ఇప్పటికీ ఎన్ని పార్టీలు మారారో ఈ ప్రాంత ప్రజలకు తెలియంది కాదు రేపు గెలిస్తే ఏ పార్టీలో ఉంటారో కూడా ప్రజలు ఊహించలేరన్న విషయం తెలీదు కాదు. రోజుకొక చొక్కాని మార్చినట్టు పార్టీలు మార్చే వెంకట్రావు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారంటే ఎవరైనా నమ్ముతారా.. ఇదే సందర్భంలో సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గురించి కూడా ఆలోచించండి గతంలో పోలవరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతానికి ముప్పు ఉందని పోరాటాలు చేసి 25 రోజులపాటు ఈ ప్రాంత ప్రజల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర పుల్లయ్యది. కరోనా సమయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ రాజకీయ నాయకులు పారిపోతే ప్రజలకు అండగా నిలిచి ఐసోలేషన్ సెంటర్ నిర్వహించి ప్రాణాలు తెగించి ప్రజలకు సేవ అందించిన చరిత్ర పుల్లయ్యది. ఇటువంటి కారం పుల్లయ్య గెలిస్తే ఐదు పంచాయతీల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతాడు ఈ ప్రాంత పరిరక్షణ కోసం కరకట్ట ఎత్తు పొడవు పెంచేదానికోసం తన ప్రాణాలు లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమవుతాడు.

ఈ ఎన్నికల సందర్భంలో గతంలో ఈ ప్రాంతంలో పనిచేసిన ప్రజాప్రతినిధుల చరిత్రను కూడా ఒక్కసారి గుర్తు చేసుకోండి. కుంజ బుజ్జి మీడియం బాబురావు సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా ఎంపీలుగా ఉన్న కాలంలో భద్రాచలంలో మూడు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశాం మిషన్ భగీరథ ద్వారా నీరందించాం డిగ్రీ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసుకున్నాం 200 పడకల ఆసుపత్రిని సాధించుకున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా 1000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచాము అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందేలాగా కృషి చేశాం. పేదవాళ్ళకి అనేక నివాస కాలనీలను ఏర్పాటు చేశాం. ఎక్కడ అవినీతి అరాచకం అనే పదాలకు చోటు లేకుండా స్వచ్ఛమైన పాలనను భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు 30 ఏళ్ల పాటు అందించాము. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే హయాంలో దళిత బంధువులు కూడా అవినీతి ఆరోపణలే సంక్షేమ పథకాలు సాధించలేరు అభివృద్ధికి నిధులు సాధించలేరు ఇటువంటి అసమర్ధ కాంగ్రెస్ పార్టీ మనకు అవసరమా అదే విధంగా అరాచక వాదులను సెటిల్మెంట్ దందాలు చేసి అవినీతి సొమ్ముతో రాజభోగాలు అనుభవించే అరాచక వాదులను చుట్టు పెట్టుకొని రోజుకొక పార్టీ మారుతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రావు మనకు అవసరమా ఆలోచించి ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారని సిపిఐఎం పార్టీ ఆశిస్తుందని ఆయన స్పష్టం చేశారు ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు ఎంపీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు నాదన్న లీలావతి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన గడ్డ సిద్దిపేట

- ఎమ్మెల్యేగా గెలిపించి సిఎంను చేసిన గడ్డ గజ్వేల్
- దేశానికి ఆదర్శంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దాను
- ప్రతి ఒక్కరూ ఇక్కడి అభివృద్ధిని గుర్తిస్తున్నారు
- మరింతగా అభివృద్ధితో ముందుకు సాగేలా చేస్తా
- గజ్వేల్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్

గజ్వేల్,నవంబర్28(అక్షరం న్యూస్):

తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు తనకు బలాన్ని ఇచ్చిన గడ్డ సిద్దిపేట అయితే... ఆ తర్వాత.. సాధించిన తెలంగాణను తీర్చిదిద్దడం కోసం తనను ఎమ్మెల్యేను చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిన గడ్డ ఈ గజ్వేల్ అని సిఎం కెసిఆర్ అన్నారు. గజ్వేల్ నా గౌరవాన్ని పెంచింది. నన్ను ఈ స్థాయికి తెచ్చింది. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా నేను గజ్వేల్ ప్రాంతం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశాను. ఇప్పుడే పెద్దలు ప్రతాపరెడ్డి గారు మీకు అన్నీ వివరించారు. నేను మళ్లా అవన్నీ చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో మంచి నీళ్ల కోసం నానా ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు శాశ్వతంగా ఆ బాధ తీరిపోయింది. సాగు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు ప్రాజెక్టులు, కాలువలు రావడంతో ఆ బాధ కూడా తీరిపోయింది' అని సీఎం అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని పొగడ్తల్లో ముంచెత్తారు. గజ్వేల్ నియోజక వర్గంపై తనకు ఉన్న అభిమానాన్ని, మమకారాన్ని చాటుకున్నారు. గజ్వేల్ తన గౌరవాన్ని పెంచిందని, తనను ఈ స్థాయికి తెచ్చిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. 'మన గజ్వేల్‌కు రైలు వస్తదని ఎన్నడూ అనుకోలేదు, కానీ రైలు కూడా వచ్చేసింది. గజ్వేల్ ఒక గుర్తింపు కలిగిన నియోజకవర్గంగా ఎదిగింది. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడటానికి వస్తున్నరు. మన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కావచ్చు, మన అడవుల పునరుద్ధరణ కావచ్చు, మన మల్లన్నసాగర్ ప్రాజెక్టు కావచ్చు.. ఇట్ల అనేక రకాల పనులను చూడటానికి ఇయ్యాల గజ్వేల్‌కు వస్తున్నరు. మిషన్ భగీరథ పథకాన్ని గురించి తెలుసుకోవడానికి కోమటిబండకు రాని రాష్ట్రమే భారత దేశంలో లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పుడు మనం తాగుతున్నది, సాగుకు వినియోగిస్తున్నది మనందరం ఎంతో పవిత్రంగా భావించే గోదావరి జలాలు. ఇలా ఒక రోల్ మోడల్‌గా గజ్వేల్ ఎదిగింది. అయితే ఇప్పటికే అయ్యింది చాలా గొప్ప అని మనం సంతోషపడితే కాదు, ఇంకా చాలా అభివృద్ధి కావాల్సి ఉందని సీఎం చెప్పారు. గత 24 ఏండ్లుగా తెలంగాణ ఆశగా, శ్వాసగా బతుకుతున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను, కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీలో ఉన్నారు.

ఈ ఎన్నికల్లో ఇది నా చివరి సభ.. ఇది 96వ సభ. తెలంగాణ రాష్ట్రం గురించి కూడా ఒకసారి చెప్పాలి. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను. కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి. ఇక్కడ వచ్చేటటువంటి ట్రిపుల్

ఆర్ కూడా మన గజ్వేల్ మీదుగానే రాబోతుందని సంతోషంగా తెలియజేస్తున్నా. 24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. ఆ విషయం మీ అందరికి తెలుసు అని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ సందర్భంలో తెలంగాదణ ఎట్ల తేవాలని ఆరాట పడ్డాను. పోరాటం చేశాను. కాంగ్రెస్ పార్టీ మోసం చేసినా తట్టుకోని, నిలబడి, మొండిగా, చివరకి మళ్లీ ధోకా చేశారని గుర్తించి, ఇక తప్పదనే నమ్మకానికి వచ్చి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్ష చేస్తే, 33 పార్టీలు మనకు అండగా వస్తే అప్పుడు దిగొచ్చింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ కాంగ్రెస్ పార్టీ అనేక విషయాలు మాట్లాడుతోంది. మేం గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి ఇప్పుడు. అసలు నాకర్థం కాదు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీ రామారావు పార్టీ పెట్టి 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు ఇయ్యాల్సి వచ్చింది. అప్పటి వరకు మన రాష్ట్రం ఆకలి కడుపుతోనే ఉన్నది కదా..? ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా ఎన్‌కౌంటర్లు, రక్తపాతం జరిగింది. మన తెలంగాణ ఉద్యమంలో 1969లో 400 మందిని కాల్చి చంపింది. ఇవన్నీ కావాలని మళ్లీ కోరుతున్నారు. ఇది ఎట్ల ఉందంటే తద్దినం ఉందని భోజనానికి పిలిస్తే రోజు మీ ఇంట్లో ఇట్లనే జరగాలని అన్నడట యెన్కటికి ఒకడు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ గెలిచేది లేదు సచ్చేది లేదు. కానీ గెలిస్తే మటుకు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు అని కేసీఆర్ ధ్వజమెత్తారు. బిజెపి ఒక్కటంటే ఒక్క పనిచేయని దానికి ఎందుకు ఓటేయాలని అన్నారు. బిజెపికి ఓటేసి తప్పు చేయొద్దన్నారు.

## ముగిసిన కెసిఆర్ ఎన్నికల ప్రచారం

### గజ్వేల సభతో ప్రచారానికి ముగింపు

గజ్వేల్,నవంబర్28(అక్షరం న్యూస్):

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారం ముగిసింది. అక్టోబర్ 15న హుస్నాబాద్ సభతో ముఖ్యమంత్రి ప్రచారం మొదలైంది. మొత్తం 95 ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొన్నారు. చివరకు ఈరోజు మంగళవారం గజ్వేల్ సభతో సీఎం ఎన్నికల ప్రచారానికి తెరదించారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు వరంగల్, గజ్వేల్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ప్రతీ సభల్లోనూ బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి, కాంగ్రెస్ దాష్టీకాన్ని విమర్శిస్తూ వచ్చారు. చేసిన అభివృద్ధి, పదేళ్ల క్రితం తెలంగాణ నేటి తెలంగాణకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని అన్నారు.

# కేటీఆర్‌కు ఎందుకు ఓటు వేయాలి..

- బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రాణి రుద్రమ
- కేటీఆర్ పై చార్జిషీట్ విడుదల



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -28(అక్షరం న్యూస్):

కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే చార్జీ షీట్ లో పొందుపరిచిన అంశాలపై సమాధానం ఇవ్వాలని సిరిసిల్ల బిజెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి కార్యాలయంలో రాణి రుద్రమదేవి మీడియా సమావేశంలో చార్జి షీట్ విడుదల చేశారు. నేరెళ్ల దళితులను చావగొట్టి వాళ్ల చిన్నమ్మ కొడుకు అయిన సంతోష్ రావు ఇసుక దోపిడీ చేస్తూ అన్ని లారీలకు ఒకే నంబర్ పెట్టుకుంటూ మోసం చేస్తున్నారన్నారు. దీనికోసం మీకు ఓటు వేయాలా అని ప్రశ్నించారు. అంతేకాకుండా దళితులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి వారి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారని దీనికి ఓటు వేయాలా అన్నారు. వేలకు వేలు కోట్ల రూపాయల ఇసుక దోపిడీ చేసినందుకు ఓటు వేయాలా అని అన్నారు. అంతేకాకుండా ఒక సర్పంచ్ భర్త ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేస్తూ ఇదే ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ కాన్వాయిలో కండువా కప్పుకొని తిరుగుతున్నాడని యధా రాజా ప్రజా అన్న చందంగా మారారు అని అన్నారు. అంతే కాకుండా మానేరు వాగుపై కట్టిన చెక్ డ్యాం లు 44 నాసి రకంతో నిర్మాణం చేపడితే 22 చెక్ డ్యాం ఒక్క వానకే కూలిపోయాయని, ఈ గుత్తేదారు కూడా కేటీఆర్ ముఖ్య అనుచరుడని నాణ్యత లేకుండా కట్టి ప్రజాధనాన్ని వృధాధనం చేసినందుకు మీకు ఓటు వేయాలని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే వర్కర్లు ఓనర్లు అవుతారని ఆసాములకు కల్లబొల్లి మాటలు చెప్పి 14 ఏళ్లు పబ్బం గడిపారని, ఓనర్లను లేబర్లు గా చేశాడని కేవలం 8 మంది చేతుల్లో బతుకమ్మ చీరలు అప్పజెప్పినందుకు కేటీఆర్ కు ఓటు వేయాలని ప్రశ్నించారు బ్రోకర్లు మాత్రమే ఓనర్లు అయ్యారని అన్నారు అంతేకాకుండా అగ్రహారం అంజన్న గుట్టలను మైనింగ్ చేసింది ఎవరని? మట్టి అమ్ముకుంటున్నది ఎవరని? దీనిలో కేటీఆర్ వాటా ఎంత అని అడిగారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా గుట్టల గుట్టలకు మాయం చేశారన్నారు. కేటీఆర్ మానేరు ఇసుక మాఫియా డాన్ గా మారాడని సిరిసిల్ల ప్రజలకు సేవ చేయడానికి కాదని సిరిసిల్లలో ఉన్న ప్రకృతి వనరులు దోచుకోవడానికి ఇక్కడికి వచ్చాడన్నారు. సిరిసిల్లలో వర్షాలు పడితే చినుకు నిలిచే పరిస్థితి ఉందని, సిరిసిల్ల దేశానికి అభివృద్ధి చేశాడని చెప్తున్నాడని చెరువులు కబ్జా చేసి కలెక్టరేట్ నీకు కట్టారని ఇప్పటివరకు వర్షాలు పడితే ఆ నీటి పోయే ప్రత్యయం మార్గాలను ఏర్పాటు చేయలేదన్నారు. సెస్ లో 30 కోట్ల కుంభకోణం జరిపిన వారే చైర్మన్ గా ఉంటున్నారని. ఆడిటింగ్ జరిగే రెండు రోజుల్లో అగ్గి అంటి పెట్టాడని అన్నారు. కేటీఆర్ ఎందుకు దీనిపై మాట్లాడరని లావాదేవీలు ఎందుకు బయట పెట్టడం లేదన్నారు ఒక్కో వ్యక్తికి మండలం రాసిచ్చాడని ప్రతి ఊరిలో మండలంలో కీలక పదవులు వారి సామాజిక వర్గానికి చెందిన వారికి ఉన్నాయన్నారు. ఆ మండలంలో ఉన్న చిన్నదొర కనుసన్నల్లో భూములు కబ్జాలు పెడతారని బెదిరింపులు చేస్తూ భయపడుతున్నారని మేము చెప్తే వినాలని అక్కడ ఉన్నటువంటి పకృతి వనరులు భూములను పంచుకొని బానిసలుగా చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ దీని కోసమేనా అన్నారు. పెద్దురు గుట్టలైన ఎద్దు గుట్ట, మైసమ్మ గుట్ట లాంటితో పాటు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని వ్యూహంలో రియల్ ఎస్టేట్ చేసుకొని కావాలని ఆ గ్రామపంచాయతీని సిరిసిల్ల మున్సిపాలిలో విలీనం చేశారన్నారు. దీంతోపాటు గ్రామాలలో ఉన్న ప్రజలు ఇల్లు పర్మిషన్ కోసం ప్రస్తుతం లక్ష రూపాయలు వెచ్చించవలసి వస్తుందని ,ఉపాధి హామీ కోల్పోయారని, ఈ ప్రభుత్వ భూములను ప్రజలు అడ్డుకుంటే ప్రస్తుతం అవి ఆగిపోయాయి అన్నారు. ఫిష్ హబ్ ఏర్పటు చేస్తామని స్థల సేకరణ చేసిన పనులు అక్కడే ఆగిపోయాయి అన్నారు. సిరిసిల్ల గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం చేపడతామని చెప్పి ఇప్పటి కూడా దాన్ని ప్రారంభించలేదు అన్నారు పట్టణంలో ప్రధాన కాలువలు దోమలతో మురుగుతో ములుగుతున్నాయన్నారు. 2022 నాటికి రైలు కుతా తీసుకువస్తానని మాట ఇచ్చిన హామీ ఏమైందనిఅన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఆధునిక రైల్వే వ్యవస్థను పునరుద్ధరించిందని అన్నారు. మిడ్ మానేరు పరిహారం నిర్వాసితులకు అందలేదని దీంతోపాటు గంభీరావు పెట లో ఫుడ్ ఫ్యాక్టరీ కోసం 600 ఎకరాల భూమిని గుంజుకున్నారని ,ఇప్పటివరకు ఎలాంటి ఫ్యాక్టరీ కట్టలేదని వారికి పరిహారం అందలేదన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ కడదామని వ్యవసాయ భూములు తీసుకొని రేట్లు పెంచి అమ్ముకోవాలని చూస్తున్నారన్నారని, టూరిజం హబ్ అని మండలంలో మినీ ట్యాంక్ బండ్లు తదితర అంశాలను చేస్తామని ఇప్పటి కూడా చేయలేదన్నారు. గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ ఏమైందని తెలంగాణ వచ్చిన తర్వాత గల్ఫ్ లో ఉన్నటువంటి ఎన్నారై లను తీసుకువచ్చి వారికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలు యినవి అన్నారు ఏ ఒక్క ఎన్నారై రిటర్న్ రీటన్ రాలేదని ఉపాధి చూపించలేదన్నారు. ఎర్రవెల్లికి ఉరికిన గోదావరి మల్క పెట్ కు ఎందుకు రాలేదని 9వ ప్యాకేజీ నీళ్లు వస్తలేవని గంభీరావుపేట ప్రజలు మోస పడుతున్నారన్నారని అన్నారు ఎన్నికల ముందు కేవలం ట్రయల్ రన్ చేసి ఇప్పుడు ఎందుకు నీటిని వదలడం లేదని మండిపడ్డారు. త్రిబుల్ వన్ జీవోలో కొడుకు ఫామ్ హౌస్ కట్టుకున్నాడని ఎవరిని ముంచేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారని కేవలం ప్రజలను మభ్యపెట్టుకుంటూ కాలం వెళ్లదీశారన్నారు. కేటీఆర్ చేసినటువంటి దురాగతాలు ఇంకా 100 ఉన్నాయని 14 సంవత్సరాలలో ఏ గ్రామాల్లోకి ఒక్కసారి కూడా వెళ్లలేదని ప్రజలను కలవలేదు అన్నారు కొత్త పెన్షన్ కానీ, రేషన్ కార్డు గాని ఏ ఒక్క బడిలో పాటలు చెప్పే పంతులు కానీ , ఆసుపత్రిలలో వైద్యులు కానీ లేరన్నారు. ఇప్పటికీ మున్సిపల్ సిబ్బందికి జీతాలు లేవక గోసబడుతున్నారన్నారు. ఊరికి పది బెల్ట్ షాపులు పెట్టి ప్రజలను మధ్య బానిసలుగా చేశారని ,రైతులు నానా అవస్థలు పడుతున్నారని క్వింటాలకు 10 కిలోలు దోపిడీ చేసి, చెక్ డ్యామ్ , రోడ్ల విషయంలో దోపిడీ చేసి అవినీతికి పాల్పడుతున్నారు అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ మూడుసార్లు పోటీ చేసి విజయాన్ని కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి రాసి ఇచ్చాడని మండిపడ్డారు. కేటీఆర్ తో వ్యాపారాలు చేసుకొని లోపాయికర ఒప్పందాలతో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల సమయంలో వస్తుందని వారికి గెలుపు కోసమే పోటీలో నిలిచాడు అన్నారు ప్రజలందరూ ఓటు ను దుర్వినియోగం చేసుకోకుండా వేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాకు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి జరిగిందని అభివృద్ధి అనేది డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని అన్నారు. గతంలో టెక్స్టైల్ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ,అన్నారు. మాకు ఒక్క అవకాశం ఇవ్వండి సిరిసిల్ల అభివృద్ధికి సహకరించండి అని కోరారు బిజెపి బీసీ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ మహిళలకు రిజర్వేషన్, వరి ధాన్యానికి మూడు వేల ఒక వంద రూపాయి ఉచితంగా నాలుగు సిలిండర్లు ,విత్తనాల కోసం 2500 ఇంటికొక ఆవు, మహిళా కార్పొరేషన్ ఏర్పాటు పదిలక్షల ఉద్యోగాలు, ఆడపిల్లకు పుడితే రెండు లక్షల డిపాజిట్, కాలేజీ విద్యార్థులకు ల్యాపు టప్ లు ఉచితంగా అందజేస్తామన్నారు మోడీ గ్యారెంటీ గ్యారెంటీగా అమలై హామీలని అన్నారు. సిరిసిల్ల ప్రజలు ఒకసారి ఆలోచించి బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే దోపిడీయే

- అరాచకాలకు కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- వారి పాలన సక్కగ లేకనే ఎన్టీఆర్ పార్టీ పెట్టారు
- తెలంగాణ ఉసురు తీసిందే కాంగ్రెస్
- వరంగల్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్



వరంగల్,నవంబర్28(అక్షరం న్యూస్):

ఇందిరమ్మ రాజ్యమంటే ఎన్‌కౌంటర్లు, ఎమర్జెన్సీలు, దోపిడీలని సిఎం కెసిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు తమ పార్టీ గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగినయ్. తెలంగాణ కోసం ఉద్యమించిన 400 మందిని కాల్చిచంపింద్రు. ఎమర్జెన్సీ పెట్టి అందర్నీ జైళ్లల్ల పెట్టింద్రు. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా..? కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మనలను గోసపెట్టింది. అది సక్కగ ఉంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టేవారు కాదు..కిలో రెండురూపాయల బియ్యం ఇచ్చేవారు కాదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కేఎంసీ గ్రౌడ్స్‌లో నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ప్రసంగించారు. 1969 ఉద్యమంలో 400 మందిని చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని విమర్శించారు. ఆరోజు ఆజంజాహి మిల్లును కాంగ్రెస్ అమ్ముకుంటే ఇప్పుడు టీఆర్ఎస్ వచ్చాక కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. లక్షన్నర ఉద్యోగాలు వరంగల్ జిల్లాలో కల్పించబోతున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాకే రోడ్లన్నీ విస్తరించుకున్నామని చెప్పారు. 24 అంతస్తులతో అత్యంత అత్యాధునిక హంగులతో ఆస్పత్రి నిర్మించుకున్నామని చెప్పారు. తూర్పు, పశ్చిమ అభ్యర్థులు బీసీ బిడ్డలే అని.. వారిని కచ్చితంగా గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. వరంగల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ ఈ వరంగల్ నగరంలోనే జరిగిందని, భద్రకాళీమాత ఆశీర్వాదంతో మనం తెలంగాణ సాధించుకున్నమని అన్నారు. అమ్మవారికి కిరీట ధారణ చేసి తాను మొక్కు కూడా చెల్లించుకున్నానని తెలిపారు. అన్నింటికన్నా మించి వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఏందంటే.. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం పెట్టడం, చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం. ఇది కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నా. నేను ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ గారిని, నాకు ఆ రోజు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారిని నేను మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నా. ఈ సందర్భంగా నేను చెప్పేదేందంటే ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలె. మీరు వేసే ఓటు తెలంగాణతో పాటు వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తది. కాబట్టి అసుంటి ఓటును ఆషామాషీగా వేయవద్దు. మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి వేయాలె. అప్పుడే మంచి జరుగుతది. కాబట్టి మీ గ్రామాలల్లో బాగా చర్చించి, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తేల్చుకుని ఓటేయాలె' అని సూచించారు. 'కొట్లాడంగ, కొట్లాడంగ ఆఖరికి తెలంగాణ ఇచ్చింద్రు. తెలంగాణ ఏర్పడంగనే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఆసరా పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతబంధు, రైతుబీమా లాంటి పథకాలు తీసుకొచ్చినం. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా తాము నిర్ణయాలు చేసినం' అని చెప్పారు.

# దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో ..

**జహీరాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక**



సంగారెడ్డి,నవంబర్28అక్షరం న్యూస్): దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్‌లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని.. తెలంగాణలో అన్నిచోట్ల ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు. జిల్లాలోని జహీరాబాద్‌లో పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్‌కు మద్దతుగా నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ రోడ్‌షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. అక్రమాలతో దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ధనిక పార్టీలుగా మారాయన్నారు. రూ.16 వేల కోట్లతో విమానాలు, అదాని రుణాలు మాఫీ చేసే మోడీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే మోడీ ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో మళ్లీ అధికారం మాదే

- **ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తున్నాం**
- **ట్విట్టర్ వేదికగా కెటిఆర్ జోస్యం**

హైదరాబాద్,నవంబర్28(అక్షరం న్యూస్): : తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఆదిలాబాద్ నుండి అచ్చంపేట దాకా... సిర్పూర్ నుంచి అలంపూర్ దాకా... భద్రాచలం నుంచి జహీరాబాద్ దాకా... తాండూర్ నుంచి చెన్నూర్ దాకా... మధిర నుంచి ముధోల్ దాకా... మక్తల్ నుంచి జుక్కల్ దాకా... తెలంగాణ అంతటా కారు జోరు! మళ్లీ రానున్నది కేసీఆర్ సర్కారు!' అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ముందు గడచిన 58 ఏండ్లలో జరిగిన పనులు దిగదుడుపేనని స్పష్టమవుతున్నది. ఈ రంగం.. ఆ రంగం అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో తెలంగాణ అనేక విజయాలను నమోదు చేసింది. ఈ మేరకు ఆయా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాధించిన విజయాలతో తెలంగాణ ప్రజానీకం వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌కై జై కొడుతున్నట్లు తెలిపారు.'గడచిన తొమ్మిదేళ్లలో కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, అంతకుముందు 58ఏళ్లలో జరిగిన పనులను చూడండి. అభివృద్ధికి ఓటెయ్యండి? కారు గుర్తుకు ఓటెయ్యండి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో 11దఫాలు కాంగ్రెస్, టీడీపీ పాలనలో జరిగిన పనులు, రెండు దఫాల్లో టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఫలితంగా ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట దాక.., సిర్పూర్ నుంచి అలంపూర్ దాక, భద్రాచలం నుంచి జహీరాబాద్ దాక.., తాండూరు నుంచి చెన్నూర్ దాక, మధిర నుంచి ముధోల్ దాక, మక్తల్ నుంచి జుక్కల్ దాక, తెలంగాణ అంతటా కారు జోరు కొనసాగుతున్నదని, మళ్లీ కేసీఆర్ సర్కారే రానున్నదని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. వివిధ రంగాల్లో గతంలో జరిగిన పనులు, గడచిన తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతితోపాటు వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న కొత్త పథకాలను ఆయన వివరించారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు తిరుగులేదు

- **మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే: సబిత**

రంగారెడ్డి,నవంబర్28(అక్షరం న్యూస్): దేశంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పార్టీ మారిందని, సీఎం కేసీఆర్ మరోసారి సీఎం కాబోతున్నారని గ్రహించి తెలంగాణపై ఆ పార్టీ అగ్ర నేతలు దండయాత్ర చేస్తున్నారని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ఓటు వేయడానికి వెళ్లే ముందు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని..సీఎం కేసీఆర్‌ను గుర్తుచేసుకోని.. వెళ్లి ఓటెయ్యాలని కోరారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. మహేశ్వర నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో తాను చేసిన అభివృద్ధి గెలిపిస్తుందన్నారు. అలాగే పెరిగిన నిత్యావసర ధరలు.. గ్యాస్ సిలిండర్ పై పెరిగిన ధరలను గుర్తుచేసుకొని ఓటేయ్యాలని సూచించారు. బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి మున్సిపాలిటీలో తోపాటు నియోజకవర్గంలో ఇంటింటికి తాగునీరు డ్రైనేజీ, రోడ్ల సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. గత పదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం జరగనంత అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల జరిగిందన్నారు. తాను నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాను. మరోసారి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

## బంగాళాఖ్యాతంలో అల్పపీడనం

**డిసెంబర్ 1న తుఫాన్ ఏర్పడే ఛాన్స్**

విశాఖపట్టణం,నవంబర్28(అక్షరం న్యూస్): బంగాళాఖాతంలో డిసెంబర్ 1న తుఫాన్ ఏర్పడనుంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దక్షిణ అండమాన్ సమీపంలో బంగాళాఖాతంలో ఈరోజు(నవంబర్ 28) అల్పపీడనం ఏర్పడనుంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బుధవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని తెలిపింది. అనంతరం వాయవ్య దిశగా కదిలి 48 గంటల్లో తుఫాన్ గా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండు రోజులు వాయువ్యంగా పయనించి వచ్చేనెల నవంబర్ ఒకటో తేదీకల్లా తుఫాన్‌గా బలపడనుంది. ఆ తరువాత ఉత్తర ఈశాన్యంగా దిశ మార్చుకుని వచ్చే నవంబర్ 4వ తేదీకల్లా తీవ్ర తుఫాన్‌గా బలపడుతుందని.. 5వ తేదీకల్లా ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీవ్ర తుఫాన్‌గా దాటుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. తీరం దాటిన తరువాత తీవ్ర తుఫాన్ బలహీనపడుతుందని తెలిపింది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో నవంబర్ 28 వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబరు 1 వరకు ఉదయం వేళల్లో నగరం పాక్షికంగా మేఘావృతమైన ఆకాశంతో పాటు.. పొగమంచు వాతావరణంతో ఉంటుందని పేర్కొంది. హైదరాబాద్‌లో ఈరోజు, రేపు(నవంబర్ 28, 29) తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్

- **సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు**
- **ఆరు గ్యారెంటీలను అమలు చేస్తం**
- **మీతో నాది కుటుంబ సంబంధం**
- **మల్కాజిగిరి రోడ్ షోలో రాహుల్ గాంధీ**



హైదరాబాద్,నవంబర్28అక్షరం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం సాయంత్రం మల్కాజ్ గిరిలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలతో తమది రక్త సంబంధమని, కుటుంబ బంధమని చెప్పారు. ఇందిరాగాంధీ నుంచి తమ వరకు ఆత్మ సంబంధమని అన్నారు. కుట్రలు, హింస లేని భారత్ కోసం తాను భారత్ జోడో యాత్ర చేసినట్టు చెప్పారు. తనపై మోదీ ప్రభుత్వం 24 కేసులు పెట్టిందని, తనకు ఇచ్చిన క్వార్టర్ ను వాపస్ తీసుకుందని చెప్పారు. తెలంగాణలో ఇంత అవినీతి జరుగుతున్న కేసీఆర్ పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు.

ఈడీ, ఐటీ, సీబీఐ కేసులెందుకు పెట్టడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ ఒక్కటేనని రాహుల్ పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎంఐఎం పోటీ చేస్తుంది కానీ, తెలంగాణలో చేయదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ తిన్న అవినీతి సొమ్మును కక్కించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ సర్కారులో నిరుద్యోగులకు కొలువు రాలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. పీసీసీ చీఫ్? రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలే కథానాయకులై పోలింగ్ రోజు ముందు ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చెల్లెలు ప్రియాంకతో కలసి ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. పిసిసి చీఫ్ రేవంత్, మైనంపల్లిలు కూడా పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- **మార్పు తెలంగాణ నుంచే ప్రారంభం**
- **జాతీయ రాజకీయాల్లో మార్పులకు ఇక్కడే నాంది**
- **సంపూర్ణ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు**
- **మీడియా సమావేశంలో తుమ్మల, పొంగులేటి వెల్లడి**



ఖమ్మం,నవంబర్28అక్షరం న్యూస్): తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలే కాదు.. జాతీయ రాజకీయాలను కూడా ప్రభావితం చేయబోతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. మార్పు తెలంగాణ నుంచే రాబోతున్నదని అన్నారు. తెలంగాణలో సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. ఖమ్మం సాయి గణేశ్ నగర్‌లో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీపీఐ నారాయణతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకిచ్చిన మాట సోనియా నిలబెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో సహజ వనరులను దోచుకున్నారు. చివరకు ఆ కుటుంబం లిక్కర్‌ను కూడా వదిలిపెట్టలేదు. రాష్ట్రంలో ఉన్న సహజ సంపదనంతా దోచుకున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా జిల్లా అభివృద్ధికి కృషి చేశాం. మీ అందరి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేము రాబోయే రోజుల్లో నడుచుకుంటాం. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజల విముక్తి కోసం పోరాడుతోందని, ఈ ఎన్నికలలో ఒక్క సీటు తీసుకుని 118 సీట్లలో సిపిఐ నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో బెదిరింపులకు భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా నిజాలు నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా సంస్థలు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నరరూప రాక్షసుడి పాలన అంతమొందించాలని అన్ని పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపాయన్నారు. ఇక వార్ వన్ సైడ్ అని, కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంశివరావుతో సహ అందరు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం చిత్తశుద్ధితో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. ఆర్టీసీని అడ్డం పెట్టుకుని దుర్మార్గాలకు, దోపిడీకి పాల్పడ్డారని, ఆర్టీసీ కార్మికులు ఆందోళనలో ఉన్నారని, సింగరేణి కార్మికులను కంటికిరెప్పలా కాపాడుకుంటామని పొంగులేటి అన్నారు. రైతు బంధును అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని, నోటిఫికేషన్‌కు ముందు ఎందుకు రైతు బంధు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. దుర్మార్గంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారని, రైతు బంధు అడ్డుకున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు వ్యాఖ్యలవల్లే ఎలక్షన్ కమిషన్ రైతు బంధు నిలిపి వేసిందని, దీనికి హరీష్ రావే కారణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసం చేస్తోందని పొంగులేటి విమర్శించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ నేత ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని, డిసెంబర్ నెలాఖరులోగా రైతుల ఖాతాలలో నగదు జమచేస్తామని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ మానస పుత్రికని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో తనను ఓడించటానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేశారని, వందల కోట్ల అవినీతి సొమ్ము విచ్చలవిడిగా వెదజల్లుతున్నారన్నారు. పాలేరులో కేసీఆర్ ఆటలు సాగవని, తాను గెలవడం ఖాయమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.

## దళితులకు మూడెకరాల హామీకి గండి

- **పేదల వద్ద భూములుంటే తట్టుకోలేరు**
- **గజ్వేల్ సభలో కెసిఆర్‌పై ఈటెల తూటాలు**



సిద్ధిపేట,నవంబర్28(అక్షరం న్యూస్):దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ ఆ భూమి ఇవ్వకపోగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కున్నారని బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. పేదలు, దళితులు భూములు కలిగి ఉండడం సహించలేకపోతున్నారని అన్నారు. కోట్ల విలువైన భూములు వారివద్ద ఉండడాన్ని తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మాట్లాడుతూ.. పేద వాళ్ళను కొట్టి పెద్ద వాళ్లకు పెడుతున్నారని ఆరోపించారు. కొండపాక కలెక్టర్ కార్యాలయం నిమిత్తం 25 ఎకరాల భూమి అవసరం అయితే 350 ఎకరాల భూమిని తీసుకొని మిగతా భూమిని ఎ÷-లాట్లుగా చేసి అమ్ముకున్నారన్నారు. పేద వాళ్లకు కోట్ల విలువ చేసే భూములు ఉండకూడదనే కేసీఆర్ ఉద్దేశమన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ కావాలని 30 ఏళ్లుగా పోరాడిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు మాదిగవర్గీకరణ చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధిని కూడా తమ ఖాతాలలో వేసుకున్న పరిస్థితి కేసీఆర్ దని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కండువా వేసుకోకపోతే వాళ్లకు ఓటు వేయకపోతే తెలంగాణ గడ్డమీద బ్రతకనివ్వమని, కేసులు పెడతామని బెదిరించే పరిస్థితి ఏర్పడిందన్నారు. చొప్పదొండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడిగే శోభ ఇంట్లో అక్రమ తనిఖీలు చేసిన పోలీసుల వైఖరిని ఖండిస్తున్నామన్నారు. పోలీసులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609